# శుభోదయం!

ప్రతీ అక్షరం..ప్రజా సమరం......!

WWW.SUBHODAYAMDAILY.COM

అమరావతి,హైదరాబాద్, సంపుటి : 02, సంచిక : 08, పేజిలు : 08, ఎడిటర్ : వి. శ్రీనివాసరావు (6281773157) గురువారం - 27 - మార్చి - 2025


## భారత్ ఆదర్శం.. అమెరికా ఎన్నికల ప్రక్రియలో భారీ మార్పులు- ట్రంప్



న్యూఢిల్లీ : : డొనాల్డ్ ట్రంప్ రెండోసారి అధ్యక్షుడిగా బాధ్యతలు చే పట్టినప్పట్నుంచి దూకుడుగా నిర్ణ యాలు తీసు కుంటున్నారు. ప్రస్తుతం మరో కీలక నిర్ణయం తీసుకున్నారు. ఎన్నికల ప్రక్రియలో భారీ మార్పులకు రెడీ అయ్యారు. ఇప్పట్నుంచి ఓటు నమోదు కోసం పౌరసత్వం రుజువు చూపించడం తప్పనిసరి చేశారు.

## చెట్లు నరికివేయడం మనుషులను చంపడం కంటే దారుణం- సుప్రీంకోర్టు



న్యూఢిల్లీ : : పెద్ద సంఖ్యలో చెట్లను నరికి వేయడం మనుషులను చంపడం కంటే దారుణమని సుప్రీంకోర్టు పేర్కొంది. చట్ట విరు ద్ధంగా నరికివేయబడిన ప్రతి చెట్టుకు రూ. లక్ష చొప్పున జరిమానా విధించింది. ఎలాంటి అను మతులు తీసు కోకుండా తాజ్ ట్రెపీ జియం జోన్ లో ఏకంగా 454 చెట్లను నరికి వేయ డంపై సుప్రీం కోర్టు ఆగ్రహం వ్యక్తంచేసింది.

## గత పదేళ్లలో రెండింతలు పెరిగిన భారత జీడీపీ




న్యూఢిల్లీ : గడిచిన పదేళ్ల కాలంలో భారత స్థూల జాతీయోత్పత్తి(జీడీపీ) రెండింతలు పెరిగిందని అంతర్జాతీయ ద్రవ్య నిధి(ఐఎంఎఫ్) తెలిపింది. ప్రస్తుత ధరల ప్రకారం, 2015లో దేశ జీడీపీ 2.1 ట్రిలియన్ డాలర్లుగా ఉంది. 2025 చివరి నాటికి ఇది 4.27 ట్రిలియన్ డాలర్లకు చేరుకుంటుందని మిగతా..2లో



# ఆన్‌లైన్ బెట్టింగ్ పై ఉక్కుపాదం

## ఆన్‌లైన్ గేమ్స్, బెట్టింగ్స్ వ్యవహారంపై 'సిట్' ఏర్పాటు..

అధికారం లేకపోతే క్షణం కూడా ఉండలేమన్న తరహాలో వారు వ్యవహరిస్తున్నారు. ఇది తెలంగాణ సమాజానికి ఏ రకంగా మేలు చేస్తుంది? 15 నెలలుగా శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా పాలన సాగిస్తున్నాం. అప్పుడే మీకు అంత అసహనం ఎందుకు..?" అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. "ప్రతిపక్ష నాయకుడిగా జానారెడ్డి లాంటి వారిని ఆదర్శంగా తీసుకోండి.. సూచనలు ఇవ్వండి

హైదరాబాద్ : గేమింగ్, బెట్టింగ్ యాప్‌లపై తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఆన్‌లైన్ బెట్టింగ్, గేమింగ్ యాప్‌లపై మాజీ మంత్రి హరీశ్ రావు లేవనెత్తిన అంశాలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించారు. ప్రభుత్వం 2021లో ఆన్‌లైన్ బెట్టింగ్, గేమింగ్ యాప్‌లపై నిషేధం విధించినప్పటికీ సరైన చర్యలు తీసుకోకపోవడం వల్ల ఇటీవల




సీఎం రేవంత్ రెడ్డి ఆన్ లైన్ యాప్స్, ఆన్ లైన్ రమ్మీ, ఆన్ లైన్ బెట్టింగ్స్, డిజిటల్ బెట్టింగ్ గేమ్స్ పై కఠినంగా వ్యవహరించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి . శాసనసభలో మాట్లాడిన ఆయన... కేవలం ప్రచారం కల్పించేవారిని విచారించడం ద్వారా ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం లభించదని వ్యాఖ్యానించారు

రాష్ట్రంలో పలు ఘటనలు చోటు చేసుకున్నాయని ముఖ్యమంత్రి అన్నారు. రాష్ట్రంలో గత కొద్దిరోజులుగా జరుగుతున్న ఘటనలపై కాంగ్రెస్ ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తోందని అన్నారు. ఆన్‌లైన్ రమ్మీ వంటి ఇతర గేమ్‌ల మిగతా..2లో

- ఆన్‌లైన్ బెట్టింగ్, గేమింగ్ యాప్‌లపై రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు
- 2021లో నిషేధం విధించినప్పటికీ సరైన చర్యలు తీసుకోలేదన్న ముఖ్యమంత్రి
- బెట్టింగ్ యాప్‌ల ఘటనలపై ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తోందన్న రేవంత్ రెడ్డి
- బెట్టింగ్ యాప్‌లపై విచారణ కోసం ప్రత్యేక టీంను ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడి
- రాష్ట్రంలో గత కొద్దిరోజులుగా జరుగుతున్న ఘటనలపై కాంగ్రెస్ ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తోంది
- ఆ భూమిలో గుంట నక్కలు ఉన్నాయి. ఆ గుంట నక్కలకి గుణపాఠం చెప్తాం.

## మేడిగడ్డ బ్యారేజీ, ఎస్ఎల్‌బీసీ సొరంగం ప్రమాదంపై ఉత్తమ్ కుమార్ రెడ్డి కీలక ప్రకటన



- ఎన్డీఎస్ఏ తుది నివేదిక వచ్చాక మేడిగడ్డ బ్యారేజీ మరమ్మతులపై దృష్టి సారిస్తామన్న మంత్రి
- కాళేశ్వరం ఆనకట్టల డిజైన్, నిర్మాణం, నిర్వహణలో లోపాలు ఉన్నాయన్న మంత్రి
- ఎస్ఎల్‌బీసీ సొరంగ ప్రమాదం తాత్కాలిక ఎదురుదెబ్బ అన్న ఉత్తమ్ కుమార్ రెడ్డి

హైదరాబాద్ :మేడిగడ్డ బ్యారేజీకి సంబంధించిన విజిలెన్స్ నివేదిక అందినట్లు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. ఎన్డీఎస్ఏ తుది నివేదిక అందిన వెంటనే మరమ్మతులపై దృష్టి సారిస్తామని ఆయన స్పష్టం చేశారు. శాసనసభలో బడ్జెట్‌పై చర్చ సందర్భంగా బీజేపీ ఎమ్మెల్యే పాల్వాయి హరీశ్ బాబు లేవనెత్తిన మిగతా..2లో

## అసెంబ్లీలో కేటీఆర్ వర్సెస్ భట్టి - 30 శాతం కమీషన్ల కామెంట్స్ పై దుమారం



హైదరాబాద్ : : తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు కొనసాగుతున్నాయి. కాంగ్రెస్ పాలనలో 30 శాతం కమీషన్లు తీసుకుంటున్నారంటూ కేటీఆర్ చేసిన వ్యాఖ్యలతో సభలో గందరగోళం నెలకొంది. కేటీఆర్ వ్యాఖ్యలను డిప్యూటీ సీఎం భట్టి తీవ్రంగా ఖండించారు. సభలో మాట్లాడేటప్పుడు ఒళ్లు దగ్గర పెట్టుకుని మాట్లాడాలన్నారు.

అసెంబ్లీలో భట్టి వర్సెస్ కేటీఆర్

తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు వాడీవేడీగా సాగుతున్నాయి. ఇవాళ సభలో మాట్లాడిన కేటీఆర్... కాంగ్రెస్ నేతలను ఉద్దేశిస్తూ మిగతా..2లో

## ఆన్‌లైన్ బెట్టింగ్‌లపై సీఎం చంద్రబాబు సంచలన నిర్ణయం



అమరావతి : ప్రస్తుతం రెండు తెలుగు రాష్ట్రాల్లో బెట్టింగ్ యాప్ కేసులు సంచలనం రేపుతోన్న విషయం తెలిసిందే. బెట్టింగ్‌లకు బానిసై ఎంతో మంది తమ జీవి తాలను నాశనం చేసు కుంటు న్నారు. ఈ యాప్‌లను సినీ నటులు, యూట్యూబర్లు, క్రీడా కారులు ప్రమోట్ చేస్తుండటంతో మిగతా..2లో

## తొలి ఉచిత గ్యాస్ సిలిండర్ కు మార్చి 31 వరకే అవకాశం: మంత్రి నాదెండ్ల మనోహర్





- ఇప్పటివరకు పొందని వారు వెంటనే బుక్ చేసుకోవాలన్న మంత్రి నాదెండ్ల
- ప్రతి పేద ఆడబిడ్డకు ఏడాదికి 3 ఉచిత గ్యాస్ సిలిండర్లు
- ఇప్పటివరకు 98 లక్షల మంది తొలి ఉచిత సిలిండర్ వినియోగించుకున్నారన్న మంత్రి

# తలసరి ఆదాయంలో ఆ జిల్లా ఫస్ట్...





### కలెక్టర్ల సదస్సులో జోన్-1 పరిధిలోని 6 జిల్లాలపై సీఎం చంద్రబాబు సమీక్ష

- రాష్ట్ర సగటు కన్నా విశాఖ ఎక్కువ తలసరి ఆదాయం సాధిస్తోం
- కలెక్టర్ల నుంచి 2025-26 యాక్షన్ ప్లాన్‌ను సీఎం సేకరించారు.
- పాత జిల్లా కేంద్రాలతో సమానంగా కొత్త జిల్లా కేంద్రాలు, జిల్లాలు అభివృద్ధి చెందాలి
- ఉత్తరాంధ్రలోని శ్రీకాకుళం జిల్లా తలసరి ఆదాయంలో బాగా వెనకబడింది

అమరావతి : ఏపీ లో ప్రతి జిల్లా అభివృద్ధి చెందాలని సీఎం చంద్రబాబు ఆకాంక్షించారు. రెండో రోజు కొనసాగుతోన్న కలెక్టర్ల సదస్సులో జోన్-1 పరిధిలోని 6 జిల్లాలపై సీఎం చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. కలెక్టర్ల నుంచి 2025-26 యాక్షన్ ప్లాన్‌ను సీఎం సేకరించారు. ఈ క్రమంలో జిల్లాస్థాయిలో పాలనపై పలు సూచనలు చేశారు. కొత్తగా ఏర్పడిన అనకాపల్లి, అల్లూరి, పార్వతీపురం మన్యం జిల్లాల్లో కలెక్టరేట్లతోపాటు ఇతర ప్రభుత్వ కార్యాలయాల నిర్మాణానికి మిగతా..2లో

## హామీ నెరవేరింది... సంతోషంగా ఉంది



పిఠాపురం ప్రాంతంలో రోడ్ ఓవర్ బ్రిడ్జ్ నిర్మాణానికి నిధులు, అనుమతులు మంజూరు

బ్రిడ్జ్ నిర్మాణానికి ఎన్నికల సమయంలో హామీ ఇచ్చానన్న పవన్

నిర్మాణం పూర్తయితే ప్రజల కష్టాలు తీరుతాయని వ్యాఖ్య

అమరావతి : ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ నియోజకవర్గం పిఠాపురం ప్రాంతంలో రోడ్ ఓవర్ బ్రిడ్ నిర్మాణానికి రూ. 59.70 కోట్లు మంజూరయ్యాయి. మిగతా..2లో

## ఈ ఏడాది దంచికొట్టనున్న ఎండలు.. వాయవ్య భారతంలో రెట్టింపు కానున్న హీట్ వేవ్ డేస్..!



న్యూఢిల్లీ : దేశంలో ఈ ఏడాది కూడా ఎండలు దంచికొడుతాయని భారత వాతావరణ కేంద్రం హెచ్చరించింది. ముఖ్యంగా వాయవ్య భారతదేశం లో ఎండలు మండిపోనున్నాయని తెలిపింది. నార్తవెస్ట్ ఇండియాలో ప్రతి ఏడాది అత్యంత వేడి రోజులు నమోదవుతాయని, ఈ ఏడాది వేడి రోజుల సంఖ్య రెట్టింపు అయ్యే అవకాశం ఉందని, అంటే 10 నుంచి 12 హీట్ వేవ్ డేస్ నమోదు కావచ్చని ఐఎండీ అంచనా వేసింది. వేడి రోజులు ఎక్కువగా నమోదవుతాయంటే మిగతా..2లో

## పంచాయతీరాజ్ సవరణ బిల్లుకు ఏకగ్రీవం.. ఏజెన్సీ ప్రాంత ప్రజలకు ప్రత్యేక హక్కులు: సీతక్క

హైదరాబాద్ : అసెంబ్లీ సమావేశాల నేపథ్యంలో ఇవాళ పంచాయతీరాజ్ సవరణ బిల్లును ఏకగ్రీవంగా తెలంగాణ శాసనమండలి ఆమోదించింది. పంచాయతీరాజ్ సవరణ బిల్లుపై చర్చ సందర్భంగా సభ్యులు లేవనెత్తిన ప్రశ్నలకు మంత్రి సీతక్క సమాధానం ఇచ్చారు. ఈ బిల్లుపై చాలా మంది సభ్యులు విలువైన సూచనలు చేశారని, ఈ బిల్లులో లేని అం శాలను సభ్యులు ప్రస్తావించారని తెలిపారు.



## భారత్ ఆదర్శం.. అమెరికా
## ఎన్నికల ప్రక్రియలో భారీ మార్పులు- ట్రంప్

మొదటి పేజి తరువాయి

ఈ మేరకు ఎగ్జిక్యూటివ్ ఆర్డర్లపై ట్రంప్ సంతకాలు చేశారు. కొత్తనియమాలకు సంబంధించి భారత్, బ్రెజిల్ వంటి దేశాలను ఆయన ఉదాహరణగా చూపించారు. "ఆధునిక, అభివృద్ధి చెందుతున్న దేశాలు ఎన్నికల ప్రక్రియలో ఉన్న ప్రాథమిక, అవసరమైన నిబంధనలను అమలు చేయడంలో యూఎస్ విఫలమైంది. ఉదాహరణకు.. భారత్ , బ్రెజిల్ వంటి దేశాలు ఓటరు గుర్తింపును బయోమెట్రిక్ డేటాబేస్‌తో అనుసంధానిస్తున్నాయి. కానీ, అమెరికా మాత్రం పౌరసత్వం కోసం స్వీయ ధ్రువీకరణపై ఆధారపడుతోంది. జర్మనీ, కెనడా వంటి దేశాలు ఓట్లను లెక్కించేటప్పుడు పేపర్ బ్యాలెట్ల పద్ధతిని పాటిస్తున్నాయి. మన ఎన్నికల ప్రక్రియలో మాత్రం చాలా లోపాలు ఉన్నాయి. డెన్మార్క్, స్వీడన్ వంటి దేశాలు మెయిల్-ఇన్ ఓటింగ్‌ను వ్యక్తిగతంగా ఓటు వేయలేని వారికి మాత్రమే పరిమితం చేస్తున్నాయి. ఆ దేశాలు పోస్ట్‌మార్క్ తేదీతో సంబంధం లేకుండా ఆలస్యంగా వచ్చిన ఓట్లను లెక్కించవు" అని ట్రంప్ ఆ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

ఇకపై అమెరికా పౌరసత్వం చూపించాల్సిందే..

ట్రంప్ తీసుకొచ్చిన కొత్త ఆర్డర్ల ప్రకారం.. ఇకపై ఓటర్లు తప్పనిసరిగా తమ అమెరికా పౌరసత్వాన్ని గుర్తింపుగా చూపించాల్సి ఉంటుంది. అంటే, యూఎస్ పాస్‌పోర్ట్ లేదా జనన ధ్రువీకరణ పత్రాన్ని రుజువుగా చూపించాలి. దీంతో పాటు ఎన్నికల ప్రక్రియలో మరిన్ని కఠిన నిబంధనలను ట్రంప్ తీసుకొస్తున్నారు. ఎన్నికల సమయంలో అమెరికా పౌరులు కానీ వ్యక్తులు విరాళాలు ఇవ్వకుండా నిషేధం విధిస్తున్నట్లు ఎగ్జిక్యూటివ్ ఆర్డర్‌లో పేర్కొన్నారు. ఎన్నికల రోజు నాటికి వచ్చే మెయిల్ ఓట్లను మాత్రమే లెక్కించాలని తెలిపారు. ప్రస్తుతం అమెరికాలో చాలామంది అధికారులు ఎన్నికల రోజు తర్వాత వచ్చిన బ్యాలెట్ లేదా మెయిల్ ఓట్లను కూడా అంగీకరిస్తున్నారు. ఎన్నికల సమగ్రతను కాపాడటానికి ఓటింగ్ వ్యవస్థల కోసం దాని మార్గదర్శకాలను సవరించాలని ఎన్నికల సహాయ కమిషన్‌ను ఆదేశించారు. ఇకపోతే, 2020 ఎన్నికల్లో ఓటమి తర్వాతే ఎన్నికల విధానంపై ట్రంప్ అనేక సందేహాలు లేవెనత్తారు. ప్రస్తుతం, ఆ లోపాలు తొలగించేలా ఎగ్జిక్యూటివ్ ఆర్డర్లను తెచ్చారు.

## చెట్లు నరికివేయడం
## మనుషులను చంపడం కంటే దారుణం- సుప్రీంకోర్టు

మొదటి పేజి తరువాయి

ఈ విషయంలో మధురకు చెందిన దాల్మియా ఫార్మ్స్ కంపెనీ యాజమాన్యంపై తీవ్రంగా మండిపడింది. కొట్టేసిన చెట్ల స్థానంలో తిరిగి పచ్చదనం నెలకొల్పాలంటే కనీసం వందేళ్లు పడుతుందని సుప్రీంకోర్టు వ్యాఖ్యానించింది. పర్యావరణానికి హాని కలిగించే వారి విషయంలో ఎలాంటి జాలి, దయ చూపాల్సిన అవసరం లేదని జస్టిస్‌లు అభయ్ ఎస్ ఓకా, జస్టిస్ ఉజ్జల్ భూయాన్‌లతో కూడిన ధర్మాసనం వ్యాఖ్యానించింది. చెట్ల నరికివేతకు పాల్పడిన దాల్మియా ఫార్మ్స్ యజమానికి భారీ మొత్తంలో జరిమానా విధించింది. నరికివేసిన 454 చెట్లకుగాను ఒక్కో చెట్టుకు లక్ష రూపాయల చొప్పున ఫైన్ విధిస్తూ తీర్పు వెలువరించింది.

సుప్రీంకోర్టు ఆదేశాలు

అదేవిధంగా తాజ్ ట్రెపీజియం జోన్ సమీపంలో మొక్కల పెంపకం చేపట్టాలని నిందితుడికి సుప్రీంకోర్టు ఆదేశాలు జారీ చేసింది. శిక్ష తగ్గించాలని నిందితుడి తరఫున లాయర్ కోరగా.. కోర్టు అందుకు ఒప్పుకోలేదు. 2019లో ఇచ్చిన ఆదేశాలను ఈ సందర్భంగా కోర్టు గుర్తుచేసింది. తాజ్ ట్రెపీజియం జోన్ పరిధిలో అటవీ ప్రాంతం కానిచోట, ప్రైవేటు వ్యక్తుల ఆధీనంలోని భూముల్లో చెట్ల నరికివేతకు అనుమతి తప్పనిసరి చేస్తూ ఆదేశాలు జారీ చేసిన విషయాన్ని తీర్పు సందర్భంగా గుర్తుచేసింది.

## గత పదేళ్లలో రెండింతలు పెరిగిన భారత జీడీపీ

మొదటి పేజి తరువాయి

ఐఎంఎఫ్ తాజా గణాంకాలు వెల్లడించాయి. ఈ సందర్భంగా ప్రస్తుత ఏడాదికి దేశ జీడీపీ వృద్ధి రేటు 6.5 శాతంగా ఉందని పేర్కొంది. ఇది దేశ ఆర్థికవ్యవస్థ స్థిరమైన, సమర్థవంతమైన వృద్ధిని సూచిస్తుంది. 2025-26 మూడో త్రైమాసికం నాటికి భారత్ జపాన్‌ను అధిగమించవచ్చని ఐఎంఎఫ్ అభిప్రాయపడింది. గత దశాబ్దంలో భారత ఆర్థిక వృద్ధి అనేక ప్రధాన ప్రపంచ ఆర్థికవ్యవస్థలను అధిగమించింది. సమీక్షించిన కాలంలో భారత జీడీపీ 105 శాతం పెరిగితే, యూఎస్ 66 శాతం, చైనా 44 శాతం వృద్ధిని సాధించాయి. జర్మనీ, ఫ్రాన్స్, యూకే వంటి ఇతర అభివృద్ధి చెందిన దేశాలు చాలా తక్కువ వృద్ధి రేటును నమోదు చేశాయి. ప్రస్తుతం జపాన్ జీడీపీ 4.4 ట్రిలియన్ డాలర్లుగా ఉంది. 2027 నాటికి దాన్ని అధిగమించి ప్రపంచంలో మూడవ అతిపెద్ద ఆర్థికవ్యవస్థగా భారత్ అవతరిస్తుంది.

భారత వృద్ధిలో కీలక మైలురాళ్లు:

2007లో, భారత్ మొదటి 1 ట్రిలియన్ డాలర్ల జీడీపీ మార్కును చేరుకుంది. దీనికి 60 సంవత్సరాలు పట్టి ంది. 2014 నాటికి, జీడీపీ 2 ట్రిలియన్ డాలర్లకు చేరుకుంది. కొవిడ్-19 మహమ్మారి ప్రభావం ఉన్నప్పటికీ, భారత్ 2021లో 3 ట్రిలియన్ డాలర్లను దాటింది. ఆ తర్వాత, 3 ట్రిలియన్ డాలర్ల నుంచి 4 ట్రిలి యన్ డాల ర్లకు చేరుకోవడానికి భారత్‌కు కేవలం నాలుగేళ్లు పట్టింది. ఈ వేగంతో, భారత ఆర్థికవ్యవస్థ ప్రతి ఏడాదిన్నరకు 1 ట్రిలియన్ డాలర్లను జోడిస్తుంది. తద్వారా 2032 నాటికి 10 ట్రిలియన్ డాలర్ల ఆర్థికవ్యవస్థగా మారవచ్చని ఐఎంఎఫ్ అంచనా వేసింది. ప్రస్తుతం, అమెరికా జీడీపీ 30.3 ట్రిలియన్ డాలర్లతో ప్రపంచంలోనే అతిపెద్ద ఆర్థికవ్యవస్థగా కొనసాగుతోంది. చైనా 19.5 ట్రిలియన్ డాలర్లతో రెండవ స్థానంలో ఉంది. భారత్ వేగ వంత మైన వృద్ధి కొనసాగిస్తే, రాబోయే దశాబ్దంలో ఈ రెండు ఆర్థిక దిగ్గజాలతో పోటీ పడగలదని ఐఎంఎఫ్ పేర్కొంది.

## మేడిగడ్డ బ్యారేజీ, ఎస్ఎల్‌బీసీ సొరంగం
## ప్రమాదంపై ఉత్తమ్ కుమార్ రెడ్డి కీలక ప్రకటన

మొదటి పేజి తరువాయి

అంశాలపై మంత్రి వివరణ ఇచ్చారు.కాళేశ్వరం ప్రాజెక్టు ఆనకట్టల రూపకల్పన, నిర్మాణం, నిర్వహణలో తీవ్రమైన లోపాలు ఉన్నట్లు ఆయన వెల్లడించారు. డీపీఆర్‌లో షీట్ పైల్స్ పేర్కొన్నప్పటికీ, నిర్మాణంలో సీకెంట్ పైల్స్ ఉపయోగించారని తెలిపారు.ఎస్ఎల్‌బీసీ సొరంగంలో జరిగిన ప్రమాదం దురదృష్టకరమని ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. ప్రపంచ స్థాయి నిపుణులను భాగస్వాములను చేసి సహాయక చర్యలు చేపట్టినట్లు ఆయన పేర్కొన్నారు. ప్రమాదం జరిగిన మూడు గంటల్లోనే తాను స్వయంగా అక్కడకు చేరుకుని సహాయక చర్యలను పర్యవేక్షించానని వెల్లడించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా రెండు రోజుల క్రితం పరిస్థితిని సమీక్షించి, సహాయక చర్యలను వేగవంతం చేయాలని ఆదేశించారని తెలిపారు.ఎస్ఎల్‌బీసీ సొరంగం ప్రమాదం తాత్కాలిక అవరోధమని, దీనిని పూర్తి చేయడానికి ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని ఆయన స్పష్టం చేశారు. తమ్మిడిహట్టి ఆనకట్ట నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన పునరుద్ఘాటించారు. ఈ ప్రాజెక్టుకు సంబంధించిన ఆర్థిక, సాంకేతిక పరిశీలన ప్రస్తుతం కొనసాగుతోందని తెలిపారు. వీలైనంత త్వరగా పనులు ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు. తక్కువ ఖర్చుతో, త్వరితగతిన ఎక్కువ ఆయకట్టుకు నీరందించే ప్రాజెక్టులకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందని ఆయన పేర్కొన్నారు.

## ఆన్‌లైన్ బెట్టింగ్‌లపై సీఎం చంద్రబాబు సంచలన నిర్ణయం

మొదటి పేజి తరువాయి

ఎంతోమంది వీటికి ఆకర్షితులై.. బానిసలుగా మారుతున్నారు. సరదాగా మొదలై ఆ తర్వాత వీటికి బానిసలుగా మారి అప్పుల పాలవుతున్నారు. చివరకు ఆ అప్పులు తీర్చలేక ఎందరో ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. ఇక ఒక్కసారి ఈ బెట్టింగ్ వలలో చిక్కుకున్నారంటే.. ఇక బయట పడటం కష్టమే. అయితే రీసెంట్‌గా బెట్టింగ్ యాప్‌లను ప్రమోట్ చేసిన పలువురు సెలబ్రిటీలు కేసులు ఎదుర్కొంటున్న సంగతి తెలిసిందే. ఈ తరుణంలో ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబు సంచలన నిర్ణయం తీసుకున్నారు. ఈ క్రమంలో ఆయన మాట్లాడుతూ.. ఆన్‌లైన్ బెట్టింగ్ పై ఉక్కుపాదం మోపుతామని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో బెట్టింగ్‌ల నియంత్రణకు ప్రత్యేక చట్టాం చేయాలని.. మనం తీసుకునే నిర్ణయాలు ఆన్ లైన్ గ్యాంబ్లింగ్ ను పూర్తిగా అరికట్టేలా ఉండాలని సీఎం సూచించారు.రాష్ట్రంలో ఆర్థిక నేరాలు రోజురోజుకు పెరుగుతున్నాయి అన్నారు. కొందరు వ్యక్తులు డబ్బు కోసం ఎంతటి నేరానికైన పాల్పడుతున్నారని అన్నారు. ఈ క్రమంలో ప్రజలు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ప్రస్తుతం ఏపీలో గంజాయి సాగు, నేరాలు తగ్గాయని తెలిపారు. ఈ క్రమంలో నేరాలను తగ్గించేందుకు పోలీసులు టెక్నాలజీని వాడుకోవాలని పేర్కొన్నారు. ఈ తరుణంలో నేరాల నియంత్రణకు ప్రజల సహకారం కూడా తీసుకోవాలని సీఎం చంద్రబాబు సూచించారు.

## హామీ నెరవేరింది... సంతోషంగా ఉంది

మొదటి పేజి తరువాయి



నిర్మాణానికి పాలనాపరమైన అనుమతులు లభించాయి. ఈ నేపథ్యంలో పవన్ స్పందిస్తూ... తనకు చాలా సంతోషంగా ఉందని చెప్పారు. ఎన్నికల సమయంలో తాను ఈ రోడ్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణానికి హామీ ఇచ్చానని గుర్తు చేశారు. ఉప్పాడ-సామర్లకోట రహదారిలో రైల్వే క్రాసింగ్ కారణంగా ప్రజలు తీవ్ర ట్రాఫిక్ ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పవన్ చెప్పారు. ఈ బ్రిడ్జ్ పూర్తయితే వాహన రాకపోకలు సులభతరం అవుతాయని... ప్రజల ప్రయాణ సమయం సులభతరం అవుతుందని అన్నారు. కేంద్ర రహదారి మౌలిక వసతుల నిధి 'సేతు బంధన్' పథకంలో భాగంగా ఈ నిర్మాణాన్ని చేపట్టినట్టు తెలిపారు. నిధులు మంజూరు చేసిన ప్రధాని మోదీ, కేంద్ర రహదారుల మంత్రి నితిన్ గడ్కరీ, ముఖ్యమంత్రి చంద్రబాబు, రాష్ట్ర ఆర్ అండ్ బీ శాఖ మంత్రి బీసీ జ నార్ధన్ రెడ్డికి ధన్యవాదాలు తెలుపుతున్నానని చెప్పారు. వంతెన నిర్మాణం త్వరగా పూర్తికావాలని ఆశిస్తున్నానని తెలిపారు.

# తలసరి ఆదాయంలో ఆ జిల్లా ఫస్ట్...

మొదటి పేజి తరువాయి



నిధులు కేటాయిస్తామని తెలిపారు. పాత జిల్లా కేంద్రాలతో సమానంగా కొత్త జిల్లా కేంద్రాలు, జిల్లాలు అభివృద్ధి చెందాలని సీఎం సూచించారు. అల్లూరి జిల్లాను పూర్తిగా సేంద్రియ సేద్యం దిశగా ప్రోత్సహించాలని, విశాఖ, అనకాపల్లి జిల్లాలు పారిశ్రామికంగా అభివృద్ధి చెందేలా కలెక్టర్లు యాక్షన్ ప్లాన్ అమలు చేయాలన్నారు. ఇప్పటికే అనకాపల్లి జిల్లాకు భారీ పరిశ్రమలు వస్తున్నాయని, ఈ పరిశ్రమల్లో పనిచేసే వారికి వసతి సమస్య రాకుండా ఇళ్ల నిర్మాణాలను కూడా ప్రోత్సహించాలని సీఎం చంద్రబాబు సూచించారు. ఆంధ్రప్రదేశ్‌లో తలసరి ఆదాయంలో విశాఖ జిల్లాలో రాష్ట్రంలోనే తొలి స్థానంలో ఉందని సీఎం చంద్రబాబు ప్రశంసించారు. రాష్ట్ర సగటు కన్నా విశాఖ ఎక్కువ తలసరి ఆదాయం సాధిస్తోందని అభినందించారు. విశాఖ తర్వాత అనకాపల్లి, అల్లూరి జిల్లాలు నిలుస్తున్నాయన్నారు. ఉత్తరాంధ్రలోని శ్రీకాకుళం జిల్లా తలసరి ఆదాయంలో బాగా వెనకబడిందని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ జిల్లాలో వ్యవసాయ, పారిశ్రామిక రంగాలను ప్రోత్సహించి ప్రజల జీవన ప్రమాణాలను పెంచాల్సిన అవసరం ఉందని సీఎం చంద్రబాబు సూచించారు.

## అసెంబ్లీలో కేటీఆర్ వర్సెస్ భట్టి
## - 30 శాతం కమీషన్ల కామెంట్స్ పై దుమారం

మొదటి పేజి తరువాయి

సీరియస్ కామెంట్స్ చేశారు. పనులు కావాలంటే 30 శాతం కమీషన్లు అడుగుతున్నారనే ప్రచారం జరుగుతోందని... ఇదే విషయాన్ని పలువురు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు చెప్పారని వ్యాఖ్యానించారు. 20 శాతం కమీషన్లు అంటూ కాంట్రాక్టర్లు ఆందోళన చేస్తున్న విషయాన్ని సభలో గుర్తు చేశారు. ఇదే సమయంలో ఓటుకు నోటు, పీసీసీ అధ్యక్ష పదవి కొనుగోలు చేశారంటూ కేటీఆర్ చేసిన వ్యాఖ్యలపై సభలో గందరగోళం నెలకొంది. 30 శాతం కమీషన్లు అంటూ కేటీఆర్ చేసిన వ్యాఖ్యలపై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. తాము విలువలు లేని రాజకీయాలు చేయడం లేదని... సభలో మాట్లాడేటప్పుడు ఒళ్లు దగ్గర పెట్టుకుని మాట్లాడాలంటూ కేటీఆర్ ను ఉద్దేశిస్తూ ఫైర్ అయ్యారు. రాష్ట్రాన్ని సర్వ నాశనం చేసిందే బీఆర్ఎస్ పార్టీ అని... అలాంటి వాళ్లు మాపై నిందలు వేయటమేంటని ప్రశ్నించారు. 30 శాతం కమీషన్ అని అడ్డగోలుగా మాట్లాడితే ఎలా అని భట్టి నిలదీశారు. దమ్ముంటే కేటీఆర్ నిరూపించాలని... తక్షణమే సభలో క్షమపణ చెప్పాలని భట్టి విక్రమార్క డిమాండ్ చేశారు. కేటీఆర్ వ్యాఖ్యలపై కాంగ్రెస్ సభ్యులు ఆందోళన చేపట్టారు. దీంతో సభలో గందరగోళం నెలకొనడటంతో... 30 శాతం కమీషన్ వ్యాఖ్యలను రికార్డుల నుంచి తొలగిస్తున్నట్లు స్పీకర్ ప్రకటించారు.

బీఆర్ఎస్ సభ్యుల నిరసన..

సచివాలయంలో కమీషన్లపై, కాంట్రాక్టర్ల ధర్నా గురించి మాట్లాడిన కేటీఆర్ పై భట్టి విక్రమార్క చేసిన వ్యాఖ్యలను బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఖండించారు. ఒళ్ళు దగ్గర పెట్టుకొని మాట్లాడాలి అంటూ అనుచితంగా వ్యాఖ్యాలు చేయటాన్ని తప్పుబడుతున్నట్లు చెప్పారు. భట్టి వాఖ్యలపైన క్షమాపణకు డిమాండ్ చేశారు.భట్టి విక్రమార్క వెంటనే తన వాఖ్యలు వెనక్కి తీసుకోవాలని.. క్షమాపణ చెప్పాలని సభలో ఆందోళన చేపట్టారు. "వద్దురా నాయనా 20 పర్సంట్ పాలన" అంటూ... ఎమ్మెల్యేల ప్రవేశ ద్వారం వద్ద ఎమ్మెల్యేల నిరసన చేపట్టారు. సభ నుంచి వాకౌట్ చేసిన సభ్యులు.. ఆందోళన చేపట్టారు.

## తొలి ఉచిత గ్యాస్ సిలిండర్ కు
## మార్చి 31 వరకే అవకాశం: మంత్రి నాదెండ్ల మనోహర్

అమరావతి : ప్రతి పేద ఆడబిడ్డకు ఏడాదికి 3 ఉచిత గ్యాస్ సిలిండర్లు ఇస్తామన్న హామీని కూటమి ప్రభుత్వం నిలబెట్టుకుందని, దీపం-2 పథకంలో తొలి ఉచిత గ్యాస్ సిలిండర్ పొందేందుకు ఈ నెలాఖరు వరకే గడువు ఉందని ఆహారం పౌరసరఫరాల మరియు వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు. ఇప్పటివరకు పొందని వారు వెంటనే బుక్ చేసుకోవాలన్నారు. కాగా, ఇప్పటివరకు 98 లక్షల మంది తొలి ఉచిత సిలిండర్ వినియోగించుకున్నారని ఈ సందర్భంగా మంత్రి నాదెండ్ల తెలిపారు.

ఏపీలో సూపర్ సిక్స్ హామీ నిలబెట్టుకుంటున్న కూటమి సర్కార్

2024 నవంబర్ 01న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దీపం-2 పథకానికి శ్రీకారం చుట్టారని మంత్రి తెలిపారు. దీపం-2 పథకంతో ప్రతి పేద వాడి ఇంట్లో దీపపు కాంతులు విరాజిల్లుతున్నాయన్నారు. కుటుంబాల జీవన ప్రమాణాలను మెరుగుపరిచే ఉద్దేశంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అత్యంత ప్రతిష్ఠాత్మకంగా దీపం-2 పథకం రూపొందించాయని మంత్రి వివరించారు. ఈ సందర్భంగా దీపం-2 పథకానికి రూ.2,684 కోట్లు కూటమి ప్రభుత్వం మంజూరు చేసిన విషయాన్ని గుర్తు చేశారు. ఉచిత సిలిండర్ కావాల్సిన వారు సాధారణ పద్ధతిలో ముందుగా సొమ్ము చెల్లించవలసి ఉంటుంది. పట్టణ ప్రాంతాల్లో బుక్ చేసిన 24 గంటల లోపు, గ్రామీణ ప్రాంతాల్లో 48 గంటల లోపు గ్యాస్ డెలివరీ ఇస్తారు.ఆ తర్వాత సిలిండర్ డెలివరీ అయిన 48 గంటల్లోపు చెల్లించిన పూర్తి సొమ్మును లబ్దిదారుల ఖాతాల్లో తిరిగి జమ చేయడం జరుగుతుంది. ఒక సంవత్సరంలో 3 గ్యాస్ సిలిండర్లు ఇలా ఉచితంగా పంపిణీ చేస్తారు. అయితే వీటిని ఒకేసారి కాకుండా నాలుగు నెలలకు ఒకసారి బుక్ చేసుకునే అవకాశం కల్పించారు.

ప్రతి ఏడాది :-

ఏప్రిల్-జూలై (01),,ఆగష్టు-నవంబర్ (01) ,డిసెంబర్-మార్చి (01) ,మధ్య ఉచిత గ్యాస్ సిలెండర్ బుక్ చేసుకోవచ్చు. ఉచిత గ్యాస్ సిలిండర్ పొందడానికి అర్హతలు 1)ఎల్.పి.జి.కనెక్షన్ కలిగి ఉండటం,2) రేషన్ కార్డ్,3) ఆధార్ కార్డు ,4). ఆధార్ కార్డుతో రైస్ కార్డు అనుసంధానం అయి ఉండాలి. ఎటువంటి సమాచారం లోపం ఉన్న టోల్ ఫ్రీ నెం.1967 కు ఫోన్ చేసి ఫిర్యాదులను నమోదు చేసుకోవచ్చు.

## ఈ ఏడాది దంచికొట్టనున్న ఎండలు..
## వాయవ్య భారతంలో రెట్టింపు కానున్న హీట్ వేవ్ డేస్..!

మొదటి పేజి తరువాయి

సీజన్ మొత్తం వేడి వాతావరణం ఉంటుందని అర్థం కాదని, ఆయా హీట్ వేవ్ డేస్‌లో మాత్రమే అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదవుతాయని ఐఎండీ శాస్త్రవేత్త సోమా సేన్ రాయ్ చెప్పారు. అయితే 2024 కంటే ఇప్పుడు ఎండలు ఎక్కువగా ఉండనున్నాయా అన్న ప్రశ్నకు ఆమె ఎలాంటి సమాధానం ఇవ్వలేదు. 2024 సంవత్సరం భారతదేశ చరిత్రలోనే అత్యంత వేడి సంవత్సరంగా రికార్డుల్లోకి ఎక్కింది. గత ఏడాది దేశంలో 554 అత్యంత వేడి రోజులు నమోదయ్యాయి. అదేవిధంగా ఈ వేసవిలో దేశంలోని పలు ప్రాంతాల్లో సాధారణం కంటె తక్కువ కనిష్ఠ ఉష్ణోగ్రతలు, సాధారణం కంటే ఎక్కువ గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం కూడా ఉన్నదని ఐఎండీ అంచనా వేసింది. రాగల నాలుగైదు రోజుల్లో ఉత్తర భారతదేశంలో ఎండల తీవ్రత పెరగనుందని, దేశ రాజధాని ఢిల్లీ దాని పరిసర రాష్ట్రాల్లో ఒకటి నుంచి రెండు డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు పెరగనున్నాయని ఐఎండీ తెలిపింది.ం

## పంచాయతీరాజ్ సవరణ బిల్లుకు ఏకగ్రీవం..
## ఏజెన్సీ ప్రాంత ప్రజలకు ప్రత్యేక హక్కులు: సీతక్క

మొదటి పేజి తరువాయి



సభ్యులు ప్రతిపాదనలు పంపితే పరిశీలిస్తామన్నారు. రాష్ట్రపతి ఉత్తర్వుల మేరకు ఆదిలాబాద్ నుంచి అచ్చంపేట వరకు షెడ్యూల్ ఏరియాలో గుర్తించారని, ఆ చట్టాన్ని 1/70 గా పిలుస్తారని తెలిపారు. ఏజెన్సీ ప్రాంత ప్రజలకు ప్రత్యేక హక్కులు కల్పించేందుకు, అభివృద్ధి జరిగేందుకు 1/70 చట్టం కృషి చేస్తుందని వెల్లడించారు. రాష్ట్రపతి ఉత్తర్వులు మేరకు ఏజెన్సీ గ్రామాలను గుర్తించారని అన్నారు. ఆ చట్టం అమలులో ఏమైనా సమస్యలు ఉంటే పరిష్కరిస్తామన్నారు. మాకు మున్సిపాలిటీ కావాలని ఎన్నో గ్రామల ప్రజలు అడుగుతున్నారని అన్నారు. మున్సిపాలిటీలు అయితే డెవలప్ అయితామని ప్రజలు భావిస్తున్నారని అన్నారు. ములుగు జిల్లా కేంద్రం అయినా.. మున్సిపాలిటీ చేయలేదని, కానీ ఇప్పుడు మనం ములుగును మున్సిపాలిటీగా చేసుకుంటున్నామని స్పష్టం చేశారు. ప్రజల అభిప్రాయం, కలెక్టర్లు పంపిన ప్రతిపాదనల ఆధారంగా మున్సిపాలిటీలుగా అప్డేట్ చేస్తున్నామని చెప్పారు. చాలా మండలాల్లోని గ్రామాలను ఇతర జిల్లాల్లో కలిపారని, స్థానిక ఎన్నికల సందర్భంగా ఎన్నో గందరగోళాలు తలెత్తుతున్నాయని అన్నారు. కొన్ని గ్రామాలు ఒక మండల పోలీస్ స్టేషన్ పరిధిలో ఉంటున్నాయని, రెవెన్యూ పరిధి వేరే మండలంలో ఉంటుందన్నారు. ఆ సమస్యలకు పరిష్కారం చూపుతామని తెలిపారు. ఇద్దరు పిల్లల నిబంధన ఎత్తేయాలని అడుగుతున్నారు.. క్యాబినెట్, సీఎంతో చర్చిస్తామని స్పష్టం చేశారు. కొత్త గ్రామపంచాయతీలలో రేషన్ దుకాణాలు ఏర్పాటు చేయాలన్న ప్రతిపాదనను పరిశీలిస్తామన్నారు. గ్రామాల్లో సమస్యలు ఉన్నాయని కొందరు సభ్యులు ప్రస్తావించారని, వాటిని పరిష్కరిస్తున్నామన్నారు. స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పించే బిల్లును మన ఆమోదించుకున్నామని, కేంద్రం ఆ బిల్లుకు చట్టబద్ధత కల్పిస్తే రిజర్వేషన్లు పెరుగుతాయని, అన్ని పార్టీలు కేంద్రం మీద ఒత్తిడి తేవాలని పిలుపునిచ్చారు.

# ఆన్‌లైన్ బెట్టింగ్ పై ఉక్కుపాదం

మొదటి పేజి తరువాయి

నిరోధానికి, నిషేధానికి ప్రత్యేక విచారణ బృందాన్ని ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు చెప్పారు. కొన్ని రోజులుగా ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్‌లను ప్రమోషన్ చేసిన వారిపై కేసులు నమోదు చేసి విచారించామని, దీని వలన సమస్య పరిష్కారం కాదని అన్నారు. ఈ బెట్టింగ్ యాప్‌లను నిర్వహిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలంటే చాలామందిని విచారణ చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. ఇందుకు ప్రభుత్వానికి అన్ని అధికారాలు కావాలని, ఈ బెట్టింగ్ యాప్‌లపై విచారణ జరిపేందుకు ప్రత్యేక విచారణ బృందాన్ని ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం నిర్ణయించిందని ఆయన తెలిపారు. ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్‌లను నిర్వహిస్తున్న వారికి విధించే శిక్షను పెంచేందుకు వచ్చే సమావేశాల్లో సవరణ బిల్లును సభలో ప్రవేశపెడతామని ముఖ్యమంత్రి అన్నారు.

ఆన్‌లైన్ గేమ్స్, బెట్టింగ్స్ వ్యవహారంపై 'సిట్' ఏర్పాటు.. త్వరలోనే చట్ట సవరణ - సీఎం రేవంత్ ప్రకటన

ఆన్ లైన్ యాప్స్, బెట్టింగ్స్ వ్యవహారంపై సీఎం రేవంత్ రెడ్డి కీలక ప్రకటన చేశారు. ఈ తరహా గేమ్స్ పై కఠినంగా వ్యవహరించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని చెప్పారు. ప్రత్యేకంగా సిట్ ఏర్పాటు చేయబోతున్నామని చెప్పారు. త్వరలోనే చట్టాన్ని కూడా సవరించబోతున్నట్లు పేర్కొన్నారు.

సీఎం రేవంత్ రెడ్డి

ఆన్ లైన్ యాప్స్, ఆన్ లైన్ రమ్మీ, ఆన్ లైన్ బెట్టింగ్స్, డిజిటల్ బెట్టింగ్ గేమ్స్ పై కఠినంగా వ్యవహరించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పారు. ఇవాళ శాసనసభలో మాట్లాడిన ఆయన%౫% కేవలం ప్రచారం కల్పించేవారిని విచారించడం ద్వారా ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం లభించదని వ్యాఖ్యానించారు. పక్క రాష్ట్రాలు, పక్క దేశాల్లో కూడా విచారణ చేయాల్సి ఉంటుందన్నారు. అందుకే అవసరమైన చర్యలు తీసుకునేందుకు స్పెషల్ ఇన్వెస్టిగేటివ్ టీమ్ ను నియమించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని ప్రకటించారు.

చట్ట సవరణ చేస్తాం - సీఎం రేవంత్

"ఎవరైనా ప్రత్యక్షంగా, పరోక్షంగా బెట్టింగ్ యాప్స్ ను ప్రోత్సహించినా, నిర్వహణలో భాగస్వాములైనా ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తుంది. అవసరమైతే చట్ట సవరణ చేసి శిక్షను పెంచాల్సిన అవసరం ఉంది. వ్యసనాలకు తెలంగాణలో తావులేదు.గతంలో బెట్టింగ్ వ్యవహారాలను నియంత్రించేందుకు చట్టం తీసుకువచ్చారు. ఇందులో శిక్ష కాలం సమయం తక్కువగా ఉంది. వచ్చే శాసనసభ సమావేశాల్లో చట్ట సవరణ చేస్తాం" అని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు.

అంత అసహనం ఎందుకు..?

"రాష్ట్రంలో శాంతి భద్రతలు లోపించాయని కొందరు మాట్లాడుతున్నారు. ఏ చిన్నసంఘటన జరిగినా రాష్ట్ర ప్రభుత్వం అప్రమత్తంగా వ్యవహరిస్తోంది. నడిబజారులో న్యాయవాద దంపతులను నరికి చంపితే ఆనాటి ప్రభుత్వం స్పందించలేదు. ఆనాటి వెటర్నరీ డాక్టర్ అత్యాచార ఘటన విషయంలో ఏం జరిగిందో అందరికీ తెలుసు. బాధితులపై సానుభూతితో ఉండి%౫%నేరగాళ్లపై కఠినంగా వ్యవహరించాలి. కానీ ఇలాంటి ఆరోపణలు చేసి ప్రభుత్వంపై దురుదేశాన్ని ఆపాదిస్తున్నారు. రాష్ట్రానికి పెట్టుబడులు రాకుండా శాంతిభద్రతలు క్షీణించాయని దురుద్దేశంతో మాట్లాడుతున్నారు. తెలంగాణ అభివృద్ధిపై యాసిడ్ దాడులు చేస్తున్న పరిస్థితి ఉంది. రాష్ట్రాన్ని దివాళా తీయించి తెలంగాణ ప్రతిష్టను మసకబార్చేలా కుట్రలు చేస్తున్నారు. ఈ కుట్రలను తెలంగాణ సమాజం సహించదు.అధికారం లేకపోతే క్షణం కూడా ఉండలేమన్న తరహాలో వారు వ్యవహరిస్తున్నారు. ఇది తెలంగాణ సమాజానికి ఏ రకంగా మేలు చేస్తుంది? 15 నెలలుగా శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా పాలన సాగిస్తున్నాం. అప్పుడే మీకు అంత అసహనం ఎందుకు..?" అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. "ప్రతిపక్ష నాయకుడిగా జానారెడ్డి లాంటి వారిని ఆదర్శంగా తీసుకోండి.. సూచనలు ఇవ్వండి. మీరు హడావిడి చేసినంత మాత్రాన ఎన్నికలు రావు.. ఎన్నికలు వచ్చేది 2028లోనే. బీఆర్ఎస్ లో వాళ్ల మధ్య పోటీ రాష్ట్ర ప్రభుత్వానికి తల నొప్పిగా మారుతోంది. ముఖ్యమంత్రిగా నా దగ్గరకు తీసుకొచ్చిన సమస్యలు పరిష్కరించే ప్రయత్నం చేస్తా. గజ్వేల్ శాసనసభ్యుడు వచ్చినా.. ఆ నియోజకవర్గ సమస్యలు పరిష్కరించే ప్రయత్నం చేస్తాం. మొన్న పద్మారావు గారు తన నియోజకవర్గంలో సమస్యలపై కలిశారు%౫% వెంటనే ఆదేశాలు ఇచ్చాం. మమ్మల్ని బదనాం చేస్తే మీరు మంచి వారు కాలేరు. మేం వివక్ష చూపం.. వివక్ష మా విధానం కాదు. డాంబికాలతో మేం బడ్జెట్ ను ప్రవేశపెట్టలేదు 95 శాతం మేం ప్రవేశ పెట్టిన బడ్జెట్ నిజం కాబోతుంది" అని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.

ఆ భూమితో HCU కు సంబంధం లేదు...



"25 ఏండ్ల క్రితం బిల్లీరావుకు గచ్చిబౌలిలో భూమిని కేటాయించారు. ఆ భూమితో సెంట్రల్ యూనివర్సిటీకి ఎలాంటి సంబంధం లేదు. ఇప్పటి వరకు బిల్లీరావు నుంచి భూమిని వెనక్కు తీసుకోలేదు. ఆ భూమిలో గుంట నక్కలు ఉన్నాయి. ఆ గుంట నక్కలకి గుణపాఠం చెప్తాం. ఓపెన్ ఆక్షన్ ద్వారా పెట్టుబడుల కోసం అంతర్జాతీయ సంస్థలకు ఇవ్వాలని ముందుకు వస్తే.. అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారు. అంతర్జాతీయ స్థాయిలో పెట్టుబడులకు తీసుకొచ్చేందుకు అక్కడ విస్తరణ చేయాలనుకుంటున్నాం " అని సీఎం ప్రకటన చేశారు. "హరీష్ రావును సూటిగా అడుగుతున్నా... రీజినల్ రింగ్ రోడ్డు నిర్మించాలా వద్దా? రేడియల్ రోడ్లు వేయాలా వద్దా? ఫ్యూచర్ సిటీని అభివృద్ధి చేయాలా వద్దా? కొండపోచమ్మ సాగర్ నుంచి ఫామ్ హౌస్ లకు డైరెక్టు కాలువలు తీసుకెళ్లింది ఎవరు? ప్రతీది అడ్డుకోవాలనే కుట్ర ఏ రకంగా మంచిది? మేం తెలంగాణకు ప్రాతినిధ్యం వహిస్తున్నాం.. మొత్తం తెలంగాణ అభివృద్ధి కోసం కృషి చేస్తున్నాం. మీ కుట్రలు, కుతంత్రాలకు, అసెంబ్లీలో మైకును వాడుకుంటామంటే ఒప్పుకోం. అభివృద్ధి, భూసేకరణ విషయంలో మీరు అడ్డుపడకండి. పరిహారం ఏం ఇవ్వాలో సూచనలు చేయండి. ఇది ప్రభుత్వ ఖజానా నుంచి ఇచ్చేదే తప్ప.. ఎవరి ఇంట్లో నుంచి ఇచ్చేది కాదు" అని సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు.

ఉపఎన్నికలు రావు - సీఎం రేవంత్ రెడ్డి

"మల్లన్న సాగర్ లో, పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు విషయంలో %౫%కేసులు వేయించింది వాళ్లే, పార్టీలో చేర్చుకున్నది వాళ్లే. ఆనాడు పార్టీ మారిన వాళ్లు మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేసినా.. ఉప ఎన్నికలు రాలేదు. గతంలోనే రాని ఉప ఎన్నికలు ఇప్పుడెలా వస్తాయి..? గతంలో ఆచరించిన సంప్రదాయాలనే ఇప్పుడు మనం ఆచరిస్తున్నాం. సభ్యులెవరూ ఆందోళన చెందొద్దు.. ఏ ఉప ఎన్నికలు రావు. మా దృష్టి ఉప ఎన్నికలపై లేదు., మా దృష్టి రాష్ట్ర అభివృద్ధిపైనే. ప్రతిపక్షానికి మేం సూచన చేస్తున్నాం. మీ పై మాకు ద్వేషం లేదు.. ప్రజలు మిమ్మల్ని ఎప్పుడో శిక్షించారు. ఇక మీపై మాకు కోపం ఎందుకుని ఉంటుంది? ప్రభుత్వానికి సహేతుకమైన సలహాలు, సూచనలు ఇవ్వండి" అంటూ సీఎం రేవంత్ రెడ్డి హితవు పలికారు.

# నవోదయలో కెటిసి విద్యార్థుల ప్రభంజనం
## నవోదయకు ఎంపికైన 6 గురు కె టి సి విద్యార్థులు







కనిగిరి రిపోర్టర్ జి.ప్రసాద్ రావు (శుభోదయం న్యూస్):జనవరి 18 న జరిగి మంగళవారం విడుదల చేసిన 6వ తరగతి నవోదయ ప్రవేశ పరీక్ష ఫలితాలలో కె టి సి స్టడీ సర్కిల్ విద్యార్థులు విజయదుందుభి మ్రోగించారు. కె టి సి స్టడీ సర్కిల్ చైర్మన్ డా!కె టి సి పాపారాయుడు మాట్లాడుతూ ఎప్పటిలాగే ఈ విద్యా సంవత్సరం కూడా మొదటి విడత లో 6 సీట్లు ( ఉమ, భవ్య, నబీషా, ప్రతాప్, భరత్, నాగతేజ) సాధించారని అన్నారు. ఈ విద్యా సంవత్సరం నుండి 3,4, 5వ తరగతి విద్యార్థులకు ఇంటిగ్రేటెడ్ సివిల్స్, నవోదయ, సైనిక్, ఐ ఐ టి మరియు నీట్ ఫౌండేషన్ క్లాసులు కూడా నిర్వహిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో కె టి సి స్టడీ సర్కిల్ చైర్మన్ డా! కె టి సి పాపారాయుడు, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, తల్లి దండ్రులు మరియు తదితరులు విద్యార్థులను అభినందించారు.

# ఎస్ఎంసి సభ్యురాలు మంగమ్మకు ఆర్థిక చేయూత



సింగరాయకొండ, మండల రిపోర్టర్ - పసుమర్తి జాలయ్య (శుభోదయం న్యూస్): బింగినపల్లి గ్రామ ఎస్టి కాలనీ ఎంపీపీ స్కూల్ ఎస్ఎంసి సభ్యురాలు కత్తి మంగమ్మ కు మధుమేహ వ్యాధి, నరాల బలహీనత తో కాలి వేలు కూడా తొలగించి, ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న ఆమెకు వైద్య సహాయ నిమిత్తము పాఠశాల ఉపాధ్యాయులు కేశవరపు జాలిరెడ్డి, బీసాబత్తిన శ్రీనివాసరావులు పాఠశాల తరుపున రూ 10,000/- (పది వేలు) లు ఆర్థిక సహాయం చేయడం జరిగింది. ఎస్ఎంసి సభ్యురాలు అయిన మంగమ్మ కుమార్తె మా పాఠశాలలో 2వ తరగతి చదువుతున్నది అని, ఆర్థిక స్తోమత తక్కువగా ఉండి, చిన్న వయసులోనే ఈ విధంగా అనారోగ్యానికి గురి కావడం చాలా బాధగా ఉందని దేవుని దీవెనలతో త్వరగా కోలుకోవాలని ఆశిస్తున్నామని జాలి రెడ్డి, బీసాబత్తిన చెప్పారు. వారితోపాటు ఈ కార్యక్రమంలో పాఠశాల ఎస్ ఎం సి వైస్ చైర్మన్ పొట్లూరి మాలశ్రీ, సభ్యులు యాకసిరి వాణి, చేవూరి అల్లూరమ్మ, కత్తి పద్మావతి, యాకసిరి భవాని, పాదర్తి విజయలక్ష్మి, పాఠశాల ఆయా చేవూరి జ్యోతి, కుక్ ఏజెన్సీ పొట్లూరి వెంకమ్మ, చౌటూరి వెంకట లక్ష్మమ్మ, స్థానిక నాయకులు పొట్లూరి రమణయ్య, వార్డ్ మెంబర్ చేవూరు శ్రీను మరియు పాఠశాల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## కలికివాయి మరియు శానంపూడి గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమం
## వ్యవసాయ మరియు అనుబంధ శాఖల ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగినది



సింగరాయకొండ, మండల రిపోర్టర్ - పసుమర్తి జాలయ్య (శుభోదయం న్యూస్): సింగరాయకొండ మండలంలోని కలికివాయి మరియు శానంపూడి గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమంవ్యవసాయ మరియు అనుబంధ శాఖల ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆత్మ డిపిడి ఎం.విజయనిర్మల మరియు సింగరాయకొండ సహాయ వ్యవసాయ సంచాలకులు ఈ. నిర్మలా కుమారి హాజరయ్యారు. ఆత్మ డిపిడి ఎం.విజయనిర్మల మాట్లాడుతూ గ్రామంలోని రైతు సోదరులందరూ తప్పనిసరిగా ఫార్మర్ రిజిస్ట్రీ నమోదు( 11అంకెల గుర్తింపు సంఖ్య) చేయించుకోవలసినదిగా తెలియజేసినారు.




భవిష్యత్తులో రైతులుకు అందే వివిధ పదకాలు, రాయితీలు, సబ్సిడీలు మొదలైనవి ఈ ఫార్మర్ రిజిస్ట్రీ లో నమోదు చేయించుకున్న రైతులకు మాత్రమే వర్తిస్తాయని తెలియజేశారు. గ్రామంలో పండించే వివిధ పంటల ఎరువుల యాజమాన్యం పద్ధతులను గురించి రైతులకు క్షుణ్ణంగా వివరించారు. ఏ డి ఏ సింగరాయకొండ నిర్మల కుమారి మాట్లాడుతూ వివిధ పంటల్లో రైతులు అవలంబించవలసిన వివిధ యాజమాన్య పద్ధతుల గురించి తెలియజేశారు, మట్టి పరీక్షల నిమిత్తం మట్టి నమూనాలను సేకరించు విధానం గురించి రైతులకు తెలియజేశారు. అనంతరం డి పి డి ఆత్మ విజయనిర్మల మరియు ఏడీఏ సింగరాయకొండ నిర్మలా కుమారి మండల వ్యవసాయ అధికారి వి. సుధాకర్ తో పాటుగా ఫార్మర్ రిజిస్ట్రీ నమోదు కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమం నందు వ్యవసాయ విస్తరణ అధికారి షేక్ జహీర్, గ్రామ వ్యవసాయ సహాయకురాలు శారద., ప్రకృతి వ్యవసాయ విభాగం నుండి ఏ. వెంకటరమణ మరియు వారి సిబ్బంది పాల్గొన్నారు.

## సూపర్ సిక్స్ పథకాలను అమలు చేయాలని కోరుతూ
## ప్రగతిశీల మహిళా సంఘం ( పిఓడబ్ల్యూ ) ఆధ్వర్యంలో ధర్నా



సింగరాయకొండ మండల రిపోర్టర్ పసుమర్తి జాలయ్య (శుభోదయం న్యూస్): ఆంధ్రప్రదేశ్ లోని చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా వాగ్దానం చేసిన సూపర్ సిక్స్ పథకాలను అమలు చేయాలని ప్రగతిశీల మహిళా సంఘం( పి ఓ డబ్ల్యు )జిల్లా కార్యదర్శి కామ్రేడ్ వి,మంజుల డిమాండ్ చేశారు. నిన్న బుధవారం ప్రగతిశీల మహిళా సంఘం( పి ఓ డబ్ల్యు )రాష్ట్ర కార్యవర్గం పిలుపుమేరకు సింగరాయకొండ తహసిల్దార్ కార్యాలయం ముందు సూపర్ సిక్స్ పథకాలను అమలు చేయాలని కోరుతూ ప్రగతిశీల మహిళా సంఘం( పి ఓ డబ్ల్యు )మండల కార్యవర్గం ఆధ్వర్యంలో ధర్నా జరిగింది, ఈ ధర్నాకు హాజరైన వారిని ఉద్దేశించి కామ్రేడ్ వి,మంజుల మాట్లాడుతూ వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం వైఫల్యాలను ఉపయోగించుకుని అంతకన్నా ఎక్కువగా సూపర్ సిక్స్ పథకాలు హామీ వర్షం కురిపించి అధికారంలోకి వ చ్చిన కూటమి ప్రభుత్వం 9 నెలలు గడిచినప్పటికీ ఎన్నికల హామీలను అమలు చేయకుండా కాలయాపన చేస్తుందని,59 సంవత్సరాల లోపు మహిళలకు నెలకు 1500 రూపాయలు తమ అకౌంట్ లో వేస్తానని వాగ్దానం చేసిన ప్రభుత్వం ఇంతవరకు అమలు చేయలేదని, దీపం పథకం కింద మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు రాయితీలో కూడా కోతవించిందని తల్లికి వందనం పథకం కూడా ఇంతవరకు అమలు చేయలేదని.మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పథకం కూడా అమలు చేయలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.సూపర్ సిక్స్ పథకాలను అమలు చేయకపోతే మహిళల ఆగ్రహానికి గురి కావాల్సి వస్తుందని ప్రగశీల మహిళా సంఘం ( పిఓడబ్ల్యు )జిల్లా ఉపాధ్యక్షురాలు కామ్రేడ్ సిహెచ్,పద్మ రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఇంకా ఈ కార్యక్రమంలో ప్రగతిశీల మహిళా సంఘం( పిఓడబ్ల్యూ ) మండలనాయకులు కుర్రు సుబ్బలమ్మ, యానాదమ్మ. అఖిల భారత రైతు- కూలి సంఘం(ఐకమ్స్ )జిల్లా అధ్యక్షులు కామ్రేడ్ కే, నాంచార్లు జిల్లా నాయకులు కామ్రేడ్ బాబురావు,కామ్రేడ్ డి అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

# పొలం పిలుస్తుంది కార్యక్రమం

దోర్నాల మండల రిపోర్టర్- ఆవులయ్య (శుభోదయం న్యూస్ ): ప్రకాశం జిల్లా పెద్ద దోర్నాల మండలం రోజు అనగా తేది :26.03.2025 న దోర్నాల మండలం లోని ఎగువ







చెర్లోపల్లి మరియు చిలకచర్ల గూడెం గ్రామ లలో వ్యవసాయ శాఖ వారు పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమం లో మండల వ్యవసాయ అధికారి డి జవహర్ లాల్ నాయక్ మాట్లాడుతూ వ్యవసాయ శాఖ ద్వారా అమలు అవుతున్న ప్రతి ఒక్క పథకాల గురించి వివరించడం జరిగింది.ఈ కార్యక్రమం లో షేడ్రాక్ బాబు, కోఆర్డినేటర్ బాల రాజు మరియు వై చర్లపల్లి చిలక చర్ల గూడెం గ్రామ రైతులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పథకంపై మేట్లకి శిక్షణ తరగతులు




ఎర్రగొండపాలెం నియోజకవర్గ ఇన్చార్జి కాకర్ల కోటయ్య (శుభోదయంన్యూస్) మార్చి 26 : పుల్లలచెరువు మండల కేంద్రంలో బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం లోని మేట్ల కి శిక్షణ తరగతులు నిర్వహించారు. శిక్షణ తరగతులలో ఎంపీడీవో వసంత నాయక్ మాట్లాడుతూ ఈ ఆర్థిక సంవత్సరంలో చేపట్టవలసిన పనుల పైన మరియు మస్టర్ నిర్వహణ పైన మేట్ల కు తగిన సూచనలు తెలియజేశారు. ఎవరు కూడా పనికిరాని వారికి మస్టర్లు వేయకుండా మస్టర్ నిర్వహించాలని మేట్ల కి తెలియజేశారు. అనంతరం ఉపాధి హామీ ఈ సి (ఇంజనీరింగ్ కన్సల్టెన్సీ) అధికారి లక్ష్మా నాయక్ మాట్లాడుతూ ఈ ఆర్థిక సంవత్సరంలో కూలీల హాజరు మేట్లే పంపించవలసి ఉంటుందని ప్రతి ఒక్కరు స్మార్ట్ ఫోన్ కలిగి ఉండాలని తెలియజేశారు స్మార్ట్ ఫోన్ నుంచి సర్వర్ కి హాజరు ఏ విధంగా పంపించాలో డెమో రూపంలో చూపించారు. టెక్నికల్ అసిస్టెంట్ శివ మాట్లాడుతూ ఉపాధి హామీ పథకంలో మస్టర్ నిర్వహణ చాలా ప్రాముఖ్యమైనదని కొట్టివేతలు లేకుండా పనికి వచ్చిన వారికి మస్టర్లు వేస్తూ పనికి వచ్చిన వారితోనే సంతకాలు లేదా వేలిముద్రలు తీసుకోవాలని మస్టర్ నిర్వహణ లో ఎటువంటి అవకతవకలు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలియజేశారు. ఈ ఆర్థిక సంవత్సరంలో ప్రియార్టీ వర్కులు ఎక్కువగా చేయాలని చేసే పనుల్లో ఎక్కువ శాతం రైతు వారి కుంటలు, కొండ వెంబడి కందకాలు, పొలం గట్లు వెంబడి కందకాలు, మొక్కల పెంపకం ఇటువంటి పనులకి ఎక్కువ ప్రాధాన్య ఇవ్వడం జరుగుతుందని ఈ ఆర్థిక సంవత్సరంలో ఎక్కువ శాతం కుటుంబాలకు వంద రోజులు కల్పించే విధంగా ముందుకు వెళ్లాలని అధికారులు తెలియజేశారు.

# దేవాలయ ఆస్తులను పంచాయితీలో కలపకండి



లేపాక్షి మండల రిపోర్టర్ సర్వ. అమరేష్ (శుభోదయం న్యూస్ ): లేపాక్షి పంచాయితీ పరిది లో జరుగుతున్న బహిరంగ వేలం పాట విషయం పై ఎంపీడీవో తో మాట్లాడుతూ అధిక పార్కింగ్ ఫీజు వసూలు చేయడం వల్ల యాత్రికుల నుండి కంప్లైంట్స్ చాలా వస్తున్నాయి దయచేసి వాటిపై దృష్టి పెట్టండి మరియు దేవాదాయ శాఖ పరిధిలోగల ఆర్చ్ దగ్గర నుండి దేవస్థానం వరకు మరియు తూర్పు ద్వారం లో ఉన్న ఆర్ అండ్ బి రోడ్డు వరకువున్న స్థలం దేవాదాయ శాఖకు సంబంధించినది. అయినప్పటికీ ఇంతవరకు ఆ స్థలంన్ని పంచాయతీ వారు పార్కింగ్ కి ఉపయోగించుకుంటూ దేవాలయానికి కానీ యాత్రికుల సౌకర్యార్థం కానీ ఎలాంటి వసతులు చేకూర్చలేదు. యాత్రికులపై అధిక పార్కింగ్ ఫీజులు వసూలు చేస్తూ యాత్రికులకు ఇబ్బంది పెడుతున్నారు తప్ప వారికి సౌకర్యాలు కల్పించడంలో విఫలమయ్యారు కావున ఇప్పటికైనా యాత్రికుల మనోభావాలను దృష్టిలో ఉంచుకొని యాత్రికుల సౌకర్యార్థం టాయిలెట్స్ వాష్ రూమ్స్ తాగునీటి సౌకర్యాలు ఏర్పాటు చేసి ఆ తరువాత పంచాయతీ వారు ఆ స్థలాన్ని ఉపయోగించుకుంటే మాకు అభ్యంతరం లేదు అలాకాకుండా యాత్రికులను అధిక పార్కింగ్ ఫీజు లతో ఇబ్బంది పెడుతున్నారని చాలా కంప్లైంట్స్ వచ్చాయి కావున దేవాలయ సంబంధించిన స్థలంలో పార్కింగ్ వసూలు చేయరాదని మీ దృష్టికి తీసుకురావడం జరిగింది . ఈ విషయాన్ని పరిగణలోకి తీసుకోకుండా ఉంటే రాబోవు రోజుల్లో తప్పకుండా మేము నిరసనలు తెలియజేస్తాము దేవాలయ ఆస్తులను పరిరక్షిస్తామని తెలియజేయడమైనది..

## దేవాలయ ఆర్చ్ పరిది లో పంచాయితీ ఆంక్షలు వద్దు
## ఉమ్మడి అనంతపురం జిల్లా భజరంగ్ దళ్ కన్వీనర్ నవీన్

లేపాక్షి మండల రిపోర్టర్ సర్వ. అమరేష్ (శుభోదయం న్యూస్ ): లేపాక్షి దేవాదాయ శాఖ పరిధిలో ఉన్న స్థలాల లో పంచాయితీ వారు పన్నులు వసూలు చేస్తూ యాత్రికులకు ఏలాంటి వసతులు కల్పించకుండా లేపాక్షి ఆలయం చుట్టు పక్కల మరుగుదొడ్లు గాని స్నానపు గదులు గాని ఎలాంటి ఉపయోగకరమైన అభివృద్ధి పనులు చేయకుండా దేవాలయం సందర్శించు యాత్రికుల పై వచ్చే పన్నులు మాత్రం తీసుకుంటూ గత 20 సంవత్సరాల నుండి పంచాయితీ వారు పబ్బం గడుపుకుంటున్నారు. కానీ పంచాయతీ అభివృద్ధికి మేము ఎప్పుడూ అడ్డు కాదని కానీ యాత్రికుల వసతులపై ఆలోచన చేయకపోతే ఇకపై ఇలాంటివి ఉపేక్షించేది లేదు అని అంతే కాకుండా దేవాదాయ ఆస్తులు పరిరక్షణ ధ్యేయంగా పనిచేస్తామని బజరంగ్దళ్ నవీన్ పిలుపునిచ్చారు తెలియజేశారు.

## రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన కోసం
## పటిష్టమైన ఏర్పాట్లు చేయాలి..
## ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో పోలవరం
## ప్రాజెక్టు ప్రాంతాన్ని పరిశీలించిన జిల్లా ఎస్పీ - జెసి




(శుభోదయం న్యూస్), పోలవరం: రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు పోలవరం ప్రాజెక్టు పర్యటన నేపథ్యంలో ఆయా ప్రాంతాలను ఎస్పీ కెపి ఎస్ కిషోర్, జాయింట్ కలెక్టర్ పి.ధాత్రిరెడ్డి పరిశీలించారు. బుధవారం పోలవరం ప్రాజెక్టు నిర్మాణ ప్రాంతలో సీఎం పర్యటించే పలు ప్రాంతాల్లో ఏర్పాట్ల పరిశీలన చేశారు. ఈ నెల 27వ తేదీన పోలవరం లో పర్యటించనున్న రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు పర్యటనను విజయవంతం చేయాలని ఎస్పీ కెపిఎస్ కిషోర్, జెసి పి.ధాత్రిరెడ్డి, అధికారులను ఆదేశించారు. ప్రాజెక్టు నిర్మాణ ప్రాంతంలో పర్యటించిన అనంతరం అధికారులకు పలు సూచనలు జారీ చేశారు. పోలవరం ప్రాజెక్ట్ వ్యూపాయింట్ వద్ద నున్న హెలిప్యాడ్ ఏర్పాట్లు, ముఖ్యమంత్రి ప్రాజెక్ట్ పనులు సందర్శించే ప్రాంతాలైన అప్పర్ కాఫర్ డాం, గ్యాప్ 1, దయాఫ్రమ్ వాల్, వైబ్రో కంప్యాక్షన్ ప్రాంతాలలో ఏర్పాట్లను పరిశీలించారు. పార్కింగ్, విఐపి గ్యాలరీ, ముఖ్యమంత్రి అధికారులతో సమీక్షించే



సమావేశపుహాలు, తదితర ఏర్పాట్లను జాయింట్ కలెక్టర్ పరిశీలించి సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించి వారికి కేటాయించిన విధులలో ఎటువంటి పొరపాట్లు జరుగకుండా అధికారులందరూ సమన్వయంతో తగు జాగ్రత్తలు తీసుకొని ముఖ్యమంత్రి పర్యటన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూచించారు. ముఖ్యమంత్రి పర్యటనకు పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలన్నారు. ఈ సమావేశంలో అడిషనల్ ఎస్పి ఎన్.సూర్యచంద్ర రావు, జంగారెడ్డిగూడెం ఆర్డీఓ ఎం.వి.రమణ, పోలవరం డిఎస్పీ ఎం. వెంకటేశ్వరరావు, డీయం సివిల్ సప్లైస్ వి.శ్రీలక్ష్మి, డి ఎస్ వో ప్రతాపరెడ్డి, డి సి హెచ్ డా.పాల్ సతీష్, జిల్లా ఫైర్ ఆఫీసర్ సి హెచ్.రత్నబాబు, ఏపి ఈపిడిసిల్ ఎస్ఈ పి.సాల్మన్ రాజు, పోలవరం ప్రాజెక్ట్ ఇంజనీరింగ్ అధికారులు, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## తప్పుడు ప్రచారం చేసిన
## వైకాపా శ్రేణులనుపై పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు



(శుభోదయం న్యూస్), జీలుగుమిల్లి : పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు, జగదాంబ ఆలయ కమిటీ చైర్మన్ చిర్రి వెంకటేశ్వరరావు పై వైకాపా నాయకులు అసత్య ప్రచారాలు మానుకోవాలని కూటమి నియోజకవర్గ నాయకులు పేర్కొన్నారు. ఇటీవల తాటియాకులగూడెనికి చెందిన గంధం బోస్ హత్యకు కూటమి నాయకులకు సంబంధం ఉన్నట్లు వైకాపా నాయకులు సాక్షి ఛానల్ లో అసత్య ప్రచారాలు వచ్చాయని కూటమి నాయకులు మండిపడ్డారు. దీన్ని తీవ్రంగా ఖండిస్తూ పోలవరం నియోజకవర్గంలో టీడీపి, జనసేన, బీజేపి నాయకులు జీలుగుమిల్లి లో సమావేశం అయ్యారు. అనంతరం ర్యాలీగా పోలీస్ స్టేషన్ కు వెళ్ళి ఎస్ ఐ నవీన్ కుమార్ కు వైకాపా నాయకుల అసత్య ప్రచారాలు సాక్షి ఛానల్ పై ఫిర్యాదు చేశారు. ఈ సమావేశంలో జీలుగుమిల్లి జనసేన మండల అధ్యక్షులు పసుపులేటి రాము, కొయ్యలగూడెం మండల అధ్యక్షులు తోట రవి, టీ. నర్సాపురం మండల అధ్యక్షులు అడపా నాగరాజు, తేదేపా మండల అధ్యక్షులు సుంకవల్లి సాయి, ఎంపీటీసీ నాలి శ్రీను, సర్పంచ్ వనమా



రాంబాబు, తాటియాకులగూడెం టీడీపి గ్రామ పార్టీ ప్రెసిడెంట్ గంధం పెద్ద వెంకటేశ్వరావు తదితరులు కూటమి నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎంపీపీ ఉప ఎన్నికకు ఏర్పాట్లు పూర్తి....
## ఎన్నికల అధికారి పి. అజయ్ కుమార్....



తుగ్గలి, మండల రిపోర్టర్ మాధవ్ (శుభోదయం న్యూస్ ): తుగ్గలి మండలం ఎంపీపీ ఉప ఎన్నికకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు హెచ్. ఎన్. ఎస్. ప్రాజెక్టు భూ సేకరణ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, ఎన్నికల అధికారి పి .అజయ్ కుమార్ తెలిపారు. బుధవారం ఆయన ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గురువారం ఉదయం 11.00 గంటల కు ఎంపీపీ ఉపఎన్నిక పై ఎంపీటీసీ ల తో ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో ఎంపీపీని ఎన్నుకోవడానికి ఎన్నిక జరుగుతుందన్నారు. ఎంపీపీ స్థానం బిసి మహిళకు కేటాయించడం జరిగిందని, అందువల్ల ఎంపీపీ కు పోటీ చేసేందుకు బీసీ మహిళలు మాత్రమే అర్హులన్నారు. ఒకవేళ ఈ సమావేశానికి ఎంపీటీసీల కోరం లేకపోతే 11.00 గంటలకు జరగవలసిన సమావేశాన్ని మధ్యాహ్నం 12.00 గంటల వరకు పొడిగించడం జరుగుతుందన్నారు. అటు తర్వాత కూడా కోరము లేకపోతే శుక్రవారం కి వాయిదా వేయడం జరుగుతుందన్నారు. శుక్రవారం కూడా కోరం లేకపోతే రాష్ట్ర ఎన్నికల అధికారికి నివేదిక పంపుతామని, మరల అక్కడి నుండి అనుమతి వచ్చిన తర్వాత ఎంపీపీ ఉప ఎన్నిక నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో విశ్వమోహన్, జూనియర్ అసిస్టెంట్ రామబ్రహ్మం తదితరులు పాల్గొన్నారు.

## బీసీల బలం చూపించాం పార్టీని గెలిపించాం
## సబ్సిడీ లోన్లు ఎంతమందికి ఇస్తారు వేచిచూస్తాం



శుభోదయం న్యూస్, బాపట్ల జిల్లా: నాయి బ్రాహ్మణ సంఘం బిసి నాయకులు చిరంజీవిలా నరసింహారావు సమావేశం నిర్వహించారు ఆయన మాట్లాడుతూ ఈ రాష్ట్రంలో చేతి వృత్తిదారుల బీసీలు పరిస్థితి చాలా దారుణంగా ఉందన్నారు ఇటువంటి సమయంలో ప్రభుత్వం వారం రోజుల క్రితం ఒక పత్రిక ప్రకటన కి వెంటనే స్పందించి చేతి వృత్తి పరికరాలు సబ్సిడీ లోన్లు పెట్టుకోమని ప్రకటించారు దీనికి ప్రభుత్వానికి హర్షం వ్యక్తం చేశారు అదేవిధంగా సబ్సిడీ లోన్లు చేతివృత్తి పరికరాలను అప్లికేషన్ పెట్టుకున్న వారికి పరిశీలించి నిరుపేదలైన చేతి వృత్తిదారులకు అందే విధంగా చూస్తారని ప్రభుత్వం కావాలని ఓట్లు వేసి గెలిపించుకున్నాం అదేవిధంగా మీరు కూడా ఎక్కడ సబ్సిడీ లోన్ విషయంలో అవకతవకలు జరగకుండా పూర్తిస్థాయిలో న్యాయం చేస్తారని ఈ సందర్భంగా తెలియజేశారు ఈ కార్యక్రమంలో బిసి నాయి బ్రాహ్మణ నాయకులు పాల్గొన్నారు,

## మున్సిపల్ హై స్కూల్ సోషల్ అసిస్టెంట్ వెంకటేశ్వర్లు మృతి బాధాకరం



శుభోదయం న్యూస్, బాపట్ల జిల్లా: బాపట్ల మున్సిపల్ హైస్కూల్ సోషల్ అసిస్టెంట్ తాళ్లూరి వెంకటేశ్వర్లు కొద్దిసేపటి క్రితం హార్ట్ ఎటాక్ తో తన స్వగృహం నందు అకాల మరణం చెందటం జరిగింది.

## బీసీ సమన్వయ కమిటీ సమావేశం విజయవంతం



బాపట్ల, శుభోదయం న్యూస్: బాపట్ల బీసీ బీసీ సమన్వయ కమిటీ బాపట్ల జిల్లా చైర్మన్ ఉప్పాల మురళి గౌడ్ ఆధ్వర్యంలో భారీగా సమావేశం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా మురళి గౌడ్ మాట్లాడుతూ, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన రాష్ట్ర కమిటీ నాయకులు, రాష్ట్ర మహిళ నాయకులు కార్యక్రమానికి విచ్చేసి విజయవంతం చేశారు, ఈ సందర్భంగా రాష్ట్ర కమిటీ నాయకులు మాట్లాడుతూ త్వరలోనే రాష్ట్రవ్యాప్తంగా కులగణన లెక్కలు ఈ ప్రభుత్వం చెప్పే వరకు నూతన కమిటీలతో ఉద్యమిస్తామని తెలియజేశారు, రాష్ట్రంలో పూర్తిస్థాయిలో కమిటీలు వేయడానికి సిద్ధంగా ఉన్నామన్నారు, ఈరోజు బాపట్లలో పెద్ద ఎత్తున సమావేశానికి హాజరైన జిల్లా కమిటీ నాయకులు నూతనంగా ఎన్నుకోబడ్డ మహిళా చైర్మన్, సంచార్జాతుల రాష్ట్ర నాయకులు కి, ప్రతి ఒక్కరికి కూడా అభినందనలు తెలుపుతూ, ప్రతి ఒక్కరూ చిత్తశుద్ధితో పనిచేయాలని రాష్ట్ర కమిటీ నాయకులు ఆదేశించారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు, బీసీ సమన్వయ కమిటీ నాయకులు, బిసి సమన్వయ కమిటీ మహిళా నాయకులు తదితరులు పాల్గొన్నారు,

## ఈకేవైసీ చేయించుకోని రేషన్ కార్డుదారులకు ఈకేవైసీ నమోదు తప్పనిసరిగా చేయించుకోవాలి

# జాయింట్ కలెక్టర్ విష్ణుచరణ్



నంద్యాల రిపోర్టర్/ మోహన్ (శుభోదయం న్యూస్): జిల్లాలోని రేషన్ కార్డు దారులు ఈకేవైసీ నమోదును మార్చి31లోగా తప్పనిసరిగా చేయించుకోవాలని జాయింట్ కలెక్టర్ విష్ణుచరణ్ మంగళవారం ప్రకటన విడుదల చేశారు. జిల్లాలో 1,73,289 మంది కార్డుదారులు ఈకేవైసీ చేయించుకోలేదని తెలిపారు. ఈ కేవైసీ చేయించుకోని రేషన్ కార్డుదారులందరూ తప్పనిసరిగా సమీపంలోని గ్రామ, వార్డు సచివాలయాల మొబైల్ యాప్, రేషన్ షాప్ ఈ-పాస్ పరికరాల ద్వారా ఈకేవైసీ చేయించుకోవాలని జేసీ కోరారు. ఐదేళ్లల్లోపు పిల్లలు మినహా మిగిలిన లబ్ధిదారులందరూ ఈకేవైసీ పూర్తి చేసుకోవాలన్నారు. పౌర సరఫరాల శాఖ ద్వారా పంపిణీచేసే నిత్యావసరాల సరుకుల పం ణీలో పారదర్శకత కోసం ఈ విధానాన్ని ప్రవేశపెట్టామని తెలియజేసారు.5 సంవత్సరాల లోపు పిల్లలు మినహా మిగిలిన లబ్ధిదారులందరి ఈకేవైసి పూర్తి చేయించుకోవాలి అని సూచించారు.తహాశీల్దార్లు, లు మరియు చౌక దుకాణ డీలర్లు అందరికి ఈకేవైసీని త్వరితగతిన పూర్తి చెయ్యాలని నంద్యాల జిల్లా సంయుక్త కలెక్టర్ వారు పై ప్రకటనలో తెలిపారు.

## ప్రముఖ న్యాయవాది రామచంద్రారావు ఆధ్వర్యంలో పోలీస్ లైన్ మస్జిద్-ఏ-హుదా లో ఇఫ్తార్ విందు



నంద్యాల రిపోర్టర్/ మోహన్ ( శుభోదయం న్యూస్): ప్రముఖ న్యాయవాది వి.రామచంద్రారావు గత పదునాలుగేళ్ళుగా ఇస్తున్నట్లే ఈ సంవత్సరం స్థానిక పోలీస్ లైన్ మస్జిద్-ఏ-హుదా లో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేసారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ రమజాను మాసంలో ఉపవాసంలో నా చుట్టు ప్రక్కల ఉన్న ముస్లిమ్ సోదరులకు ఇఫ్తార్ విందు ఇవ్వటంలో తనకు తృప్తి కలుగుతుందని, అంతా తనకు మంచి జరుగాలని వాళ్ళు దువా చేస్తారు, అలాగే నాకు మంచి జరుగుతుంది. మా తండ్రి కాలం నుండి ఇది ఆనవాయితి అని రామచంద్రరావు పేర్కొన్నారు. ఇఫ్తార్ విందు లో పాల్గొన్న నంద్యాల ముస్లిం జేఏసి గౌరవ అధ్యక్షులు అబులైస్, జమాఆతె ఇస్లామీ హింద్ అధ్యక్షులు అబ్దుల్ సమద్ మాట్లాడుతూ రామచంద్రారావు గారి ఇఫ్తార్ పరంపరను అభినందిస్తు, ఇది మంచి సంప్రదాయం అని , నంద్యాలలో హిందూ ముస్లీంల ఐక్యతకు నిదర్శనం అన్నారు. రామచంద్రారావు కరోనా సమయంలోను పేదలకు, మరీ ముఖ్యంగా ముస్లింలకు రేషన్ తదితర ఆహారపదార్థాలు పంపిణి చేసారని, ఆయన సేవా తత్పరతను ప్రశంసించారు. మస్జిద్ కమిటీ అధ్యక్షులు ఫకృద్దీన్ (మాలి), ఇమాం మౌలానా గఫ్ఫార్ రామచంద్రారావు ని శాలువా కప్పి తమ గౌరవం చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో ఖిద్మత్ మేనేజర్ ముహమ్మద్ ఫయాజ్, బియంసి ప్రెసిడెంట్ యూనూస్ బాషా, షఫీ, అడ్వకేట్ బాల హాజి మస్జిద్ పెద్దలు పాల్గొన్నారు.

## నెరవాటి మల్టీ స్పెషాలిటీ అసుపత్రిలో 30 రోజులు ఉచిత ఓపి వైద్య సేవలు

నంద్యాల రిపోర్టర్/మోహన్ ( శుభోదయం న్యూస్ ): జిల్లా పరిధిలోని పద్మావతినగర్ లో నూతన ప్రారంభోత్సవం సందర్భంగా నెరవాటి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్లో మార్చి 26వ తేదీ నుండి ఏప్రిల్ 25వ తేదీ వరకు నెల రోజుల పాటు ఉచిత ఓపితో వైద్య సేవలు అందిస్తామని ప్రముఖ ప్రసూతి మరియు స్త్రీ వ్యాధి నిపుణురాలు డా.. డి. ఫాతిమా బీ మరియు ఎముకలు మరియు కీళ్ల వ్యాధి నిపుణులు డా.. కే. సుమన్ కుమార్ తెలియజేశారు.ఈ అవకాశంను నంద్యాల జిల్లా ప్రజలు మరియు నంద్యాల గ్రామీణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని,వివరాలకు 9704130234 సంప్రదించాలని కోరారు.

## మతోన్మాదులను కఠినంగా శిక్షించండి



(శుభోదయం న్యూస్), బిట్రగుంట:ప్రశాంతంగాఉన్నసమాజంలోచిచ్చులుపెట్టి,మతోన్మాదాన్ని రెచ్చగొట్టేందుకుప్రయత్నిస్తున్న ఉన్మాదులనుకఠినంగాశిక్షించి, క్రైస్తవసమాజానికిరక్షణకల్పించాలనిబోగోలు మండలపాస్టర్లసంఘంతరపునబుధవారంతాసిల్దార్ మలిశెట్టిసురేష్ బాబుకు వినతిపత్రంసమర్పించారు.ఈనెల 24నతూర్పుగోదావరిజిల్లా కొవ్వూరుటోల్ ప్లాజావద్దజరిగిన క్రైస్తవసేవకులు పగడాలప్రవీణ్



హత్యనువారుతీవ్రంగా ఖండించారు.రోజురోజుకు విస్తరిస్తున్న క్రైస్తవ్యాన్ని ఎదుర్కొనలేక,ప్రార్ధనామందిరాలు దైవజనులపైజరుగుతున్నభౌతిక దాడులనుఅరికట్టాలనిడిమాండ్ చేశారు. పైకార్యక్రమంలో మండలంలోనిక్రైస్తవసంఘాల ప్రతినిధులుతదితరులు పాల్గొన్నారు.

## బోగోలు మండల రైతుల కడుపులు కొట్టొద్దు




(శుభోదయం న్యూస్) బిట్రగుంట: ఎంతో కాలంనుండిరైతులకుఅందని ద్రాక్షలాఉన్న ,దగదరి ,ముంగమూరు దగదర్తిరాచర్లపాడుమేజర్ కాలువలఆధునీకరణపనులు కావలిశాసనసభ్యుడుదగుమాటి వెంకటకృష్ణారెడ్డిచొరవతో కార్యరూపందాలుస్తున్న సమయంలో,అభివృద్ధికిపనులకు ఆటంకాలుకలిగించి,రైతుల కడుపులుకొట్టద్దని,దగదర్తి తెలుగుదేశంపార్టీనాయకుడుమాలే పాటిసుబ్బానాయుడుకుబోగోలు మండల తెలుగుదేశంపార్టీ నాయకులువిజ్ఞప్తిచేశారు.ఈ సందర్భంగాబుధవారంపార్టీ కార్యాలయంలోమండలకన్వీనర్ మాలేపాటినాగేశ్వరరావు ఆధ్వర్యంలోఏర్పాటుచేసిన విలేకరులసమావేశంలోవారు మాట్లాడుతూదగదర్తి మంగమూరుకాలవపేరువినడమే గాని,ఒకరోజుకూడాకాలువగుండా నేరుగానీళ్లువచ్చినపాపాన పోలేదన్నారు.గతంలోని ఆటంకాలనుఅధిగమించి,కాలువ ఆధునీకరణజరుగుతున్న సమయంలో రైతులనురెచ్చ గొట్టిఅనవసరరాజకీయాలుచేయద్దని కాలువపనులుపూర్తయితే బోగోలుమండలంలోనిరైతులకు ఎంతోమేలుజరుగుతుందన్నారు. పైకార్యక్రమంలో తెలుగుదేశంపార్టీ నాయకులుకోడూరువెంకటేశ్వర్లు రెడ్డి, చిలకపాటివెంకటేశ్వర్లు,లే ళ్లపల్లిసుధీర్,కాంద్రరఘురామ నాయుడు,పుట్టసుబ్బారావు తదితరులుపాల్గొన్నారు.

# ఆర్ ఎస్ ఆర్ లో ఘనంగా కార్నివాల్



(శుభోదయం న్యూస్)బిట్రగుంట:బోగోలుమండలంకడనూతల గ్రామంలోగల రామిరెడ్డి సుబ్బరామిరెడ్డిఇంజనీరింగ్ కళాశాలలోబుధవారంఆర్ ఎస్ ఆర్ కార్నివాల్" పేరుతో యూత్ హంగామా క్యాప్షన్ తో నిర్వహించినకార్యక్రమంఘనంగా జరిగినట్లుకళాశాలప్రిన్సిపాల్ డాక్టర్ పివిఎన్ రెడ్డితెలిపారు.ఈసందర్భగావారు మాట్లాడుతూఈకార్యక్రమంలో జ్యాక్ బాక్స్, ఫుడ్ కోర్ట్, కూల్ డ్రింక్ స్టార్, రింగ్ రాజా, కాయిన్ ఇన్ బకెట్, ఆర్ ఎస్ ఆర్ షాపింగ్ మాల్ అనే స్టాల్స్ ఏర్పాటు చేయడంజరిగిందనితెలిపారు.ఈ కార్యక్రమంవలనవిద్యార్థులలో వ్యాపారలావాదేవీలు,లౌక్యము తెలుసుకోవడంజరుగుతుందని తెలిపారు. పైస్టాల్స్ లో జ్యాక్ బాక్స్ సౌండ్లతో కాలేజీ మొత్తం ప్రతి ధ్వనులతో, ఫుడ్ కోర్ట్ గుమగుమలతో, కూల్ డ్రింక్ స్టాల్ రకరకాలహిమక్రీములతో,ఆర్ ఎస్ ఆర్ షాపింగ్ మాల్ బాగా ఆకట్టుకున్నాయనితెలిపారు.పై కార్యక్రమంలోకళాశాల ఏవోఆర్వి రమణారెడ్డి కార్నివాల్ సమన్వయకర్త వి. సునీల్ రెడ్డి అన్నీవిభాగాలఅధిపతులు, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## పేకాట శిబిరంపై పోలీసుల దాడి లక్షకు పైగా నగదు స్వాధీనం




లింగసముద్రం కే సురేష్ (శుభోదయం న్యూస్): కందుకూరు నియోజక వర్గం పరిధి లోని లింగ సముద్రం మండలం మొగిలి చర్ల గ్రామ సమీపంలో నిర్వహిస్తున్న పేకాట శిబిరం పై లింగ సముద్రం పోలీసులు మెరుపు దాడి చేసి లక్షకు పైగా డబ్బును స్వాధీనం చేసుకున్నారు. వివరాల్లోకి వెళితే లింగ సముద్రం నూతన ఎస్. ఐ నారాయణకు వచ్చిన విశ్వసనీయ సమాచారం మేరకు బుధవారం మధ్యాహ్నం రెండు గంటల సమయంలో ఎస్ఐ నారాయణ తన సిబ్బందితో కలిసి వెళ్ళి మొగిలిచెర్ల గ్రామ శివారులో పేకాట ఆడుతున్న 5.మంది వ్యక్తులను అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి 1,03,950 రూపాయలను సీజ్ చేయడమైనది. సదరు వ్యక్తులను గురువారం కందుకూరు కోర్టు నందు హాజరు పరచ నున్నారు. ఇటీవల కాలంలో లింగ సముద్రం మండల పోలీసు స్టేషన్ పరిధిలో ఇంత పెద్ద మొత్తంలో డబ్బులు స్వాధీనం చేసుకోవడం ఇదే ప్రథమం. ఈ విషయంపై లింగ సముద్రం ఎస్. ఐ నారాయణ మాట్లాడుతూ ఈ సంఘటనపై ఇంకా విచారణ జరుపు చున్నామని.తెలిపారు. తమ పోలీసు స్టేషన్ పరిధిలో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడకుండా తగిన జాగ్రత్తలు తీసుకుంటామని తెలిపారు.

## పుట్టపర్తిలో ఘనంగా ఇఫ్తార్ వేడుకలు



శ్రీసత్యసాయి జిల్లా బ్యూరో వై. పోతులయ్య (శుభోదయం న్యూస్ )ముస్లింల పవిత్ర పండగైన రంజాన్ వేడుకల సందర్భంగా ముస్లిం మైనార్టీలకు రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో ఇఫ్తార్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. బుధవారం సాయంత్రం పుట్టపర్తి మున్సిపాలిటీ పరిధిలోని ఎనులపల్లి గణేష్ సర్కిల్లోని డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం షాదీ మహల్ లో ప్రభుత్వం తరపున ఇఫ్తార్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. సాయంత్రం ముస్లిం సోదరులు ఉపాస దీక్షను అక్కడే విరమింపజేసి ఇఫ్తార్ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పుట్టపర్తి శాసనసభ్యులు పల్లె సింధూర రెడ్డి, జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డిలు మాట్లాడుతూ... ముస్లింలకు అత్యంత పవిత్రమైన రంజాన్ పర్వదినాన ప్రభుత్వం తరపున ఇఫ్తార్ వేడుకల్లో పాల్గొనడం తమ అదృష్టమన్నారు. రంజాన్ మాసమంతా కఠోర ఉపాస దీక్షలో ఉంటున్న ముస్లిం సోదరులకు ఇఫ్తార్ అందజేస్తున్నందుకు తాము ఎంతో సంతోషిస్తున్నామన్నారు. రంజాన్ తో పాటు హిందువులకు అత్యంత పవిత్రమైన ఉగాది పండుగ ఒకేసారి వస్తుండడంతో ముస్లిం సోదరులు హిందూ సోదరులు ఇరువురు కలిపి శాంతియుత వాతావరణంలో పండగ జరుపుకుందామన్నారు.ప్రతిముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో డిఆర్ఓ విజయసారథి, ఆర్ డి ఓ సువర్ణ, మైనార్టీ నాయకులు మహమ్మద్ రఫీ, సయ్యద్, అబ్దుల్, రఫీ, అల్లా ప్రకాష్ పెద్ద ఎత్తున ముస్లిం సోదరులు పాల్గొన్నారు.




## ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీలో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి



(శుభోదయం న్యూస్) : 11మందికి 13 లక్షల 66 వేల రూపాయల చెక్కుల పంపిణీ శ్రీ సత్యసాయి జిల్లా బ్యూరో వై.పోతులయ్య (శుభోదయం న్యూస్ )ఎన్నికల ముందు ఇచ్చిన మాట ప్రకారం 9నెలల్లో ప్రజా సంక్షేమం దిశగా అడుగులు వేస్తున్నామని నియోజకవర్గంలో ఆరు మండలాల్లో ఉన్న పలువురికి ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి, చేతుల మీదుగా సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. పుట్టపర్తి లోని క్యాంపు కార్యాలయంలో మొత్తం13 మందికి 11లక్షల 66 వేల రూపాయలు చెక్కులు



అందజేశారు. చెక్కులు అందుకున్నలబ్ధిదారులు ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డికి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డికి, ముఖ్యమంత్రి చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి మాట్లాడుతూ పుట్టపర్తి ప్రజల సంక్షేమం కోసమే పని చేస్తానని ఇచ్చిన మాట ప్రకారం ఆ మాటను నిలబెట్టుకునే దిశగా అడుగులు వేస్తున్నామన్నారు. పేదలు వైద్య ఖర్చుల నిమిత్తం ఆర్థిక ఇబ్బందులు పడకూడదని సీ ఎం రిలీఫ్ ఫండ్ మంజూరయ్యేలా చూస్తున్నామన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక ముఖ్యమంత్రి పేదల అభివృద్ధి కోసం పెద్దపీట వేస్తున్నారని. పార్టీవాల్టి లేకుండా సీఎం రిలీఫ్ ఫండ్ అమలయ్యేలా చూస్తున్నారని, అయితే బిల్లులు పెట్టుకునే లబ్ధిదారులు అన్ని నిబంధనలు పాటించాలన్నారు. ఇందులో బిల్లులు సరిగా లేకున్నా, మెడిసిన్స్ కు సంబంధించి సీఎంఆర్ఎఫ్ డబ్బు రాదన్నారు. అన్ని అంశాలు పరిశీలించుకుని పేదలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. తాము అడిగిన వెంటనే ముఖ్యమంత్రి చంద్రబాబు ఇంత పెద్ద మొత్తంలో సాయం చేస్తున్నందుకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్టు ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి, తెలియజేశారు.

## ప్రజా సమస్యల పరిష్కారం కై కూటమి ప్రభుత్వం పని చేస్తుంది పుట్టపర్తి ప్రజా గ్రీవెన్స్ లో ప్రజల నుంచి అర్జీలు స్వీకరించిన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి.



శ్రీ సత్యసాయి జిల్లా బ్యూరో వై.పోతులయ్య (శుభోదయం న్యూస్)ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ది ప్రజా ప్రభుత్వమని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి పేర్కొన్నారు. పుట్టపర్తి జిల్లా కేంద్రంలోని స్థానిక ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి క్యాంపు కార్యాలయంలో బుధవారం ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన గ్రీవెన్స్ లో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి మాట్లాడుతూ ప్రజల సమస్యల పరిష్కారం కోసం కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందన్నారు. ఇది ప్రజా ప్రభుత్వమని అభివర్ణించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 9 మాసాలలోని అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తూ అభివృద్ధి కార్యక్రమాలు కూడా కొనసాగిస్తుందని గుర్తు చేశారు. గత ప్రభుత్వ హయాంలో రాష్ట్రం ఆర్థిక విధ్వంసం జరగడం వల్ల ఆంధ్రప్రదేశ్ ప్రస్తుతం ఆర్థిక లోటు బడ్జెట్ తో ముందుకు సాగుతుందని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుదు పరిపాలన దక్షకుడు కావడంవల్ల రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నాడని తెలిపారు. ఈ రాష్ట్రానికి రాజధాని నిర్మాణం ,పోలవరం ప్రాజెక్టు పూర్తి చేసుకుంటే రాష్ట్రం కొంత వరకు మరింత అభివృద్ధి చెందుతుందని తెలిపారు. పుట్టపర్తి నియోజకవర్గంలో 195 చెరువులకు అందేనీవాకుల ద్వారా కృష్ణాజిల్లాలో తీసుకొచ్చి నింపితే ఈ ప్రాంతం సస్యశ్యామలమవుతుందని వెల్లడించారు. ఈ ప్రాంతానికి పరిశ్రమలు తీసుకొస్తే ఎంతోమందికి ఉపాధి అవకాశాలు లభిస్తాయని అన్నారు. అంతే కాకుండా నియోజకవర్గంలో ఉన్న ఆరు మండలాల్లో త్రాగునీటికి ఎటువంటి సమస్యలు లేకుండా తగు చర్యలు చేపడతామని తెలియజేశారు.వీటిని సాధన కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారినీ ఒప్పించి ప్రభుత్వం ద్వారా సాధిస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో బుక్కపట్నం కొత్తచెరువు ,పుట్టపర్తి మండల తహసీల్దార్లు, ఎంపీడీవోలు, పిఆర్ ఆర్డబ్ల్యూఎస్, హెల్త్, పోలీస్ ,ఇరిగేషన్ ,వ్యవసాయ శాఖ, హార్టికల్చర్ ,ఇతర ప్రభుత్వ అధికారులు తదితరులు పాల్గొన్నారు.




## ఘనంగా పుట్టినరోజు వేడుకలు

శుభోదయం న్యూస్: దక్కిలి మండలం డి.వడ్డీపల్లి పంచాయితీ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు చింతమాను వెంకటపతి మనవరాలు ప్రేరణ పుట్టినరోజు వేడుకలు చెన్నైలో ఘనంగా జరుపుకున్నారు ఈ సందర్భంగా కేక్ కటింగ్ చేసి అందరికీ చాక్లెట్లు పంచారు ఈ కార్యక్రమంలో విజయ్ గురవమ్మ హర్షిత్ కుమార్ విసాన్ సాయి భాస్కర్ మొదలగున్నారు పాల్గొన్నారు

## మంచితనానికి మారుపేరు కిషోర్ అన్న నిండు నూరేళ్ళ చల్లగా ఉండాలని పుట్టినరోజు శుభాకాంక్షలు తెలుపుతున్న మీ తమ్ముళ్లు



శుభోదయం న్యూస్, బాపట్ల జిల్లా: బాపట్ల టీడీపీ సీనియర్ నాయకులు మంచితనానికి మారుపేరు అయినటువంటి సబ్బినేని కిషోర్ అన్న ని, వారి స్వగృహం లో కలిసి కుటుంబ సభ్యుల సమక్షంలో కేక్ కట్ చేయించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియచేయడం జరిగినది, మీ తమ్ముళ్లు శీలం శ్రీనివాస్ కుమార్ క్లస్టర్ 5 ఇంచార్జి శీలం రమేష్ బాబు బాపట్ల నియోజకవర్గ ఐటీడీపి అధ్యక్షులు పంగులూరి షణ్ముఖ బాపట్ల నియోజకవర్గ ఐటీడీపి కార్యదర్శి భీమా వెంకటకోటేశ్వరరావు14వవార్డ్ టీడీపీ నాయకులు

## వైకాపా నాయకులు అసత్య ప్రచారాలను ఖండించాలి భాజపా జిల్లా కార్యదర్శి చాట్రాతి ప్రసాద్



(శుభోదయం న్యూస్) : జీలుగుమిల్లిఇటీవల తాటియాకులగూడెంలో జరిగిన గంధం బోసు హత్యలో ఎమ్మెల్యే చిర్రి బాలరాజు, మాజీ తదపా ఎంపీటీసీ, నాయకులు చిర్రి వెంకటేశ్వరరావు ప్రమేయం ఉందంటూ వైకాపా నాయకులు, వైకాపా సోషల్ మీడియా చేసిన అసత్య ప్రచారాలను ప్రతి ఒక్కరు ఖండించాలని భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యదర్శి చాట్రాతి ప్రసాద్ పేర్కొన్నారు. జీలుగుమిల్లి ఒక ప్రకటనలో ఆయన మాట్లాడుతూ వాస్తవాలు తెలియకుండా వైకాపా నాయకులు, ఆ పార్టీ సోషల్ మీడియా ఎమ్మెల్యే బాలరాజు పై, చిర్రి వెంకటేశ్వరరావు పై లేనిపోని నిందలు వేయడం సిగ్గుచేటు అన్నారు. ఇలాంటి అసత్య ప్రచారాలు చేసే వారిపై ప్రభుత్వం చట్టపరమైన చర్యలు తీసుకోవాలని చాట్రాతి ప్రసాద్ డిమాండ్ చేశారు. కక్షపూరిత రాజకీయాలతో కూటమి నాయకులపై బురద జల్లితే తగిన గుణపాఠం తప్పదని హెచ్చరించారు. ఇకనైనా వైకాపా నాయకులు విమర్శలు చేసే ముందు ఆత్మ విమర్శ చేసుకోవాలని సూచించారు.

## రాయితీ రుణాలకు దరఖాస్తుల వెల్లువ



రెంటచింతల, మండల రిపోర్టర్ -శ్రీనివాసరావు (శుభోదయం న్యూస్): కూటమి ప్రభుత్వం కార్పొరేషన్లకు పూర్వ వైభవం తీసుకొచ్చి నిరుద్యోగ యువతను ఆదుకునేందుకు చర్యలు చేపట్టింది. ఎన్నికల హామీ మేరకు అధికారంలోకి వచ్చిన 9 నెలల్లోనే బీసీ కార్పొరేషన్ ద్వారా రుణాలు ఇచ్చేందుకు సన్నాహాలు చేసింది. స్వయం ఉపాధి పథకాలకు సంబంధించి దరఖాస్తులు స్వీకరించి అర్హులైన అభ్యర్థుల జీవనోపాధికి రాయితీ తో రుణాలిస్తారు. దరఖాస్తులను మండల స్థాయిలో అధికారులు, బ్యాంకు ప్రతినిధులు పరిశీలించి, ఆప్రక్రియ పూర్తయిన తర్వాత నివేదిక అందజేసి తుది పరిశీలన అనంతరం ఆయా కార్పొరేషన్ల ద్వారా అర్హులకు రాయితీ రుణాలు మంజూరు చేయనున్నారు. ఈ నేపథ్యంలో బుధవారం రెంటచింతలలో అధికారులు రుణమేళా నిర్వహించారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయం వద్ద జరిగిన క్రెడిట్ క్యాంపులో దరఖాస్తుదారులు విశేషంగా పాల్గొన్నారు. రెంటచింతలలోని ఆంధ్ర బ్యాంకు పరిధిలో 48, స్టేట్ బ్యాంకు పరిధిలో 22, సీజీజీబీ బ్యాంకు పరిధిలో 13 దరఖాస్తులు రాగా, తుమృకోట ఆంధ్రా బ్యాంకు పరిధిలో 15 దరఖాస్తులు,కంభంపాడు సీజీజీబీ బ్యాంకు పరిధిలో 42 దరఖాస్తులు వచ్చినట్లు అధికారులు తెలిపారు. రుణమేళాలో ఎంపీడీవో సరోజినీ దేవి, వివిధ బ్యాంకు మేనేజర్లు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## సయ్యద్ ఖాజానాయబ్ రసూల్ కుటుంబాన్ని పరామర్శించి రూ. 5000/- ఆర్థిక సహాయం చేసిన గంగసాని హుస్సేన్ రెడ్డి



పామూరు మండల రిపోర్టర్ బండి రమేష్ (శుభోదయం న్యూస్ ): పామూరు మండలం వగ్గంపల్లి పంచాయతీకి చెందిన సయ్యద్ ఖాజా నాయబ్ రసూల్ ఇటీవల హార్ట్ స్ట్రోక్ కారణంగా మరణించారు..ఈ విషయం తెలుసుకున్న పామూరు మండల వైసీపీ అధ్యక్షులు గంగసాని హుస్సేన్ రెడ్డి గారు, ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ ఆదేశాల మేరకు ఈరోజు మండల నాయకులతో కలిసి ఆయన కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేసి అనంతరం ఆయన కుమారుడు సయ్యద్ ఫయాజ్ కు రూ. 5000/- ఆర్థిక సహాయం చేసి అన్ని విధాలుగా పార్టీ, మేమూ అండగా ఉంటామని భరోసా ఇచ్చారు..ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు గంగసాని హుస్సేన్ రెడ్డి,జడ్పీటీసీ చప్పిడి సుబ్బయ్య, సీనియర్ నాయకులు కల్లూరి రామిరెడ్డి,గట్లా విజయభాస్కర్ రెడ్డి, కో-ఆప్షన్ సభ్యులు షేక్ నాయబ్ రసూల్, రెడ్డి,జొన్నలగడ్డ గోవిందయ్య,బిసిసెల్ చెనికల శ్రీను,ఎస్సీ సెల్ తాతపూడి రాము, క్రిస్టియన్ మైనారిటీ ఏండ్లూరి సాల్మాన్,పార్టీ ఉపాధ్యక్షులు ఎలిక అచ్చయ్య, విద్యార్థి విభాగం కోడూరి లక్ష్మీ నారాయణ రెడ్డి, సాంస్కృతిక విభాగం షేక్ భార షరీఫ్, పోతుల రమేష్,మన్నేం మాధవ రావు, పాలేటి ప్రేమ్ కుమార్, సోషల్ మీడియా విభాగం అధ్యక్షులు మర్రి రాజు,షేక్



నాయబ్ రసూల్, సయ్యద్ ఖాజావలి, పుట్లూరి రవీంద్ర రెడ్డి, మడతల చిరంజీవి, గంగిరెడ్డి వెంకటరెడ్డి,గుమ్మల్ల వెంకటేశ్వర్లు, తెలుకుట్ల శ్రీనివాసులు, మద్దులూరి మహేష్,బైరెడ్డి లక్ష్మీరెడ్డి, పోలేంరెడ్డి, వెంకటేశ్వర్లు,సాల్మన్,తదితరులు పాల్గొన్నారు..

# ప్రతి కార్యకర్తకు అండగా ఉంటా ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్




కనిగిరి రిపోర్టర్ జి. ప్రసాద్ రావు (శుభోదయం న్యూస్): వైయస్ఆర్‌సీపీ నాయకులు, కార్యకర్తలు సమిష్టిగా, సమన్వయంతో పనిచేసి వచ్చే ఎన్నికల్లో కనిగిరి కొండపై వైయస్ఆర్‌సీపీ జెండాను ఎగురవేసి మరోమారు జగనన్నను ముఖ్యమంత్రిని చేసుకుందామని పార్టీ నియోజకవర్గ ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ అన్నారు. కనిగిరి పార్టీ కార్యాలయంలో బుధవారం పార్టీ మండల అధ్యక్షుడు, జడ్పీటీసీ మడతల కస్తూరిరెడ్డి అధ్యక్షతన పార్టీ మండల కమిటీ ఎంపిక సందర్భంగా నాయకులు, కార్యకర్తల సమీక్ష సమావేశం నిర్వహించారు..ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న నియోజకవర్గం ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ గారు ముందుగా కనిగిరి మండల అధ్యక్షులుగా నియమితులైన మడతల కస్తూరిరెడ్డికి శుభాకాంక్షలు తెలిపి దుశ్శాలువ, పూలదండతో ఘనంగా సన్మానించారు..అనంతరం ఇంచార్జి మాట్లాడుతూ పార్టీ అధ్యక్షులు,మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు,జిల్లా అధ్యక్షులు బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి,పార్లమెంట్ ఇంచార్జి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి,జిల్లా రీజినల్ కో-ఆర్డినేటర్ కారుమూరి



నాగేశ్వరావుల నేతృత్వంలో నియోజకవర్గంలోని అన్ని మండలాలకు కమిటీలను నియమిస్తున్నామన్నారు.. నియోజకవర్గంలో పార్టీ బలోపేతానికి విశేష కృషి చేసే ప్రతి కార్యకర్తకు నేను అండగా ఉంటానని,మన పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత జగనన్న 2.0 లో కష్టకాలంలో పార్టీ అండగా ఉన్నా ప్రతి కార్యకర్తను గుర్తించి తప్పకుండా తగిన న్యాయం చేస్తానని తెలిపారు..వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలకు అధికార పార్టీ నుండి ఏ సమస్య వచ్చినా ఆ సమస్య పై పోరాడటానికి నేను ఎల్లవేళలా సిద్ధంగా మీకు అందుబాటులో ఉంటాను, అలాగే అధిష్టానం దృష్టికి కూడా తీసుకొని వెళ్తానని సూచించారు.పార్టీకి కార్యకర్తలు పట్టుకొమ్మలాంటి వారని,వారికి ఎప్పుడూ అండగా ఉంటూ సేవ చేయడమే నా కర్తవ్యంమని అన్నారు...జగనన్న ప్రభుత్వంపై అసత్యాలు ప్రచారం చేసి,ఎన్నికల్లో మోసపూరిత హామీలు గుప్పించి ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం ఈ 9 నెలల కాలంలో ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయకుండా మోసం చేసినందని,వీటిని ప్రశ్నించిన వారిని బయపెడుతూ వైసీపీ నాయకులను, కార్యకర్తలను, సోషల్ మీడియా సైనికులను అక్రమ అరెస్ట్ లు చేసి వేదిస్తున్నారని అన్నారు..మన ప్రభుత్వంలో పార్టీలకు,కులాలకు అతీతంగా అందరికీ సంక్షేమం,విద్యా,ఆరోగ్యం అందించిన ఘనత దేశంలో మన అధినేత,మాజీ ముఖ్యమంత్రి జగనన్నకే దక్కుతుందని ఈ సందర్భంగా ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ కొనియాడారు..ఈ సందర్భంగా జడ్పీటీసీ,కనిగిరి మండల అధ్యక్షులు మడతల కస్తూరి రెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం పరిపాలన చేయటంలో విఫలం మైనదని, అసెంబ్లీ లో రాష్ట్రములో ఉన్నా ప్రజా సమస్యలు పక్కన పెట్టి వైసీపీని విమర్శలు చేయటమే పనిగా వ్యవహరిస్తురన్నారు.. రూరల్ లో అందరం కలిసికట్టుగా ముందుకు సాగి పార్టీ బలోపేతం చేసి రాబోయే ఎన్నికల్లో మంచి మెజారిటీ వచ్చేలా కృషి చేద్దామన్నార.. కనిగిరి మండల పార్టీ అధ్యక్షులు అవకాశం కలిపించిన పార్టీ అధ్యక్షులు జగన్ మోహన్ రెడ్డికి, జిల్లా పార్టీ అధ్యక్షులు బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి, పార్లమెంట్ ఇంచార్జి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, రీజినల్ కో-ఆర్డినేటర్ కారుమూరి నాగేశ్వరరావు,మన ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ గారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపి ఇంచార్జి గారిని వైసీపీ నాయకులతో కలిసిదుశ్శాలువ,పూలదండతో ఘనంగా సత్కరించారు..ఈ కార్యక్రమం లో అబ్దుల్ గఫార్,మడతల కస్తూరి రెడ్డి, పులి శాంతి, రాచపూడి మాణిక్యాల రావు,తమ్మినేని సుజాత,లక్కిరెడ్డి తిరుపతిరెడ్డి,గాలిబోయిన ధనంజయ్,వీరంరెడ్డి బ్రహ్మరెడ్డి, గూడూరి అబ్రహం లింకన్,గాండ్లపర్తి ఆదినారాయణ రెడ్డి,డాక్టర్ ఆవుల కృష్ణారెడ్డి, పోలక సిద్ధారెడ్డి,ఆవుల భాస్కర్ రెడ్డి, వాకమళ్ల రాజశేఖర్ రెడ్డి,దాదిరెడ్డి మాలకొండారెడ్డి, తడికమళ్ల వెంకటేశ్వర్లు,దాసరి మురళి,చింతం శ్రీనివాసులు, ముల్లంగి శ్రీహరిరెడ్డి, మూలే గోపాల్ రెడ్డి,మద్ది తిరుపతయ్య,దమ్ము వెంకటయ్య, నాగమణి, కోటమ్మ,పోతూ రమణారెడ్డి, దంతులూరి కరుణాకర్,ముద్ద బాబు,మూలే మాలకొండారెడ్డి, సంగటి మహేంద్రరెడ్డి,గోడి నారాయణ రెడ్డి,దామిరెడ్డి నాగేంద్రరెడ్డి, బత్తుల మాలి,ఆవుల తిరుపతి రెడ్డి, యర్రబల్లి దేవరాజు,పరిసపోగు దేవసహాయం,రమేష్ రెడ్డి, తమ్మినేని ఉమశంకర్,వెంగాళరావు గుప్తా, కుమ్మరికుంట రవి,దేవిరెడ్డి వెంకటస్వామిరెడ్డి,సానికొమ్ము వెంకటేశ్వరరెడ్డి,బోలిగొర్ల మల్లికార్జున,రెక్కల విజయలక్ష్మి, నిమ్మక సువతి,రజని ఆర్.పి, గంగవరపు నాగిరెడ్డి, మద్దిరాల నాగార్జున, దాసరి మాల్యాద్రి,భాస్కర్,తమ్మినేని తిరుపతయ్య,రాగిపిండి మధు, చాగంరెడ్డి




రాజమోహన్ రెడ్డి, సింగంరెడ్డి బోరెడ్డి,అంబటి వీర నాగయ్య,కుమ్మరికుంట బాబు, శ్యామల సాంబిరెడ్డి, మడతల వెంకటేశ్వర్లు,చందా నర్సారెడ్డి,కత్తి యాదవ్,సోషల్ మీడియా రాకేష్,ఇండ్ల శ్రీకాంత్,ఖాదర్ జిలాని,భారతి, షేక్ షకీలా,ఈర్ల శ్రీను, కంటూ కేశవ తదితరులు పాల్గొన్నారు..

## ముస్లిం సోదరుల ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు పాల్గొన్న కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ఉగ్ర




పామూరు మండల రిపోర్టర్ బండి రమేష్ (శుభోదయం న్యూస్):కనిగిరి నియోజకవర్గం పామూరు పట్టణంలోని ఇరువూరు రోడ్ లోని మసీదు వద్ద ముస్లింల సోదరుల ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు ఈ కార్యక్రమంలో కనిగిరి నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి , పాల్గొని ముస్లిం సోదర సోదరీమణులకు ఇఫ్తార్ విందు వడ్డించారు అనంతరం ముందుగా రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కనిగిరి వ్యవసాయ మార్కెట్ చైర్మన్ యారవ శ్రీనివాసులు, పట్టణ అధ్యక్షులు ఖజా రహమతుల్లా, లక్ష్మీ నర్సాపురం ఎంపీటీసీ బొల్లా నరసింహారావు, టిడిపి నాయకులు బోయళ్ల నారాయణరెడ్డి, షేక్ శంషూర్, షేక్ హాజీ గౌస్, ఆర్ఆర్ రఫీ, ఫత్తు మస్తాన్, పిడుగు శ్రీనివాసులు, వాయినేని రాఘవ, మాజీ ఏఎంసి డైరెక్టర్ మౌలాలి, జనసేన నాయకులు షేక్ సందాని, వరికుటి హనుమంతరావు, డివి మనోహర్, కావేరి రసూల్, మోపాడు చైర్మన్ చుంచు కొండయ్య, రైతు అధ్యక్షులు మన్నం రమణయ్య, మరియు టిడిపి నాయకులు జనసేన నాయకులు పాల్గొన్నారు.

## ఇఫ్తార్ విందులో పాల్గొని రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన కనిగిరి వ్యవసాయ మార్కెట్ చైర్మన్ యారవ



పామూరు మండల రిపోర్టర్ బండి రమేష్ (శుభోదయం న్యూస్): కనిగిరి నియోజకవర్గ పామూరు గ్రామం ఇరువురు రోడ్డులోని మసీదు నందు ఇఫ్తార్ విందులో పాల్గొని ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన కనిగిరి వ్యవసాయ మార్కెట్ చైర్మన్ యారవ శ్రీనివాసులు ఉపవాస దీక్షల సందర్భంగా పట్టణంలోని మస్జీద్ వద్ద ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో కనిగిరి వ్యవసాయ మార్కెట్ చైర్మన్ యారవ శ్రీనివాసులు గారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముస్లిం మత పెద్దలతో కలిసి ప్రత్యేక దువా చేశారు రంజాన్ మాసం ముస్లిం సోదరులు కట్టిన ఉపవాస దీక్షలతో నిర్వహించే పవిత్రమైన పండుగని ప్రతి ఒక్కరికి అల్లాహ్ శుభాలను అందజేయాలని దువా చేశారు ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పిడుగు శ్రీనివాసులు, వాయినేని రాఘవ, ఆర్ఆర్ రఫీ, పత్తు మస్తాన్, శేషం మోషే, దర్శి రమేష్, మండలం తెలుగుదేశం పార్టీ ముస్లిం నాయకులు ముస్లిం సోదరులు పాల్గొన్నారు.



## ఇఫ్తార్ విందు ఇచ్చిన వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎర్రబెల్లి స్వర్ణ వరదరాశ్వర్రావు



(శుభోదయం న్యూస్ ), పరకాల నియోజకవర్గం: వర్ధన్నపేట మండల కేంద్రం లోని జామ మస్జీద్ కమిటి వారి ఆహ్వానం మేరకు మజీద్ ఇఫ్తార్ విందులో ముఖ్య అతిథిగా పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు చేసిన వరంగల్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు శ్రీమతి ఎర్రబెల్లి స్వర్ణ ఈ సందర్భంగా ఎర్రబెల్లి స్వర్ణ మాట్లాడుతూ..రంజాన్ ఒక పవిత్రమైన పండుగ అని, మానవ సేవ చేయాలన్న సందేశాన్ని మానవాళికి అందించే పండుగ అని తెలిపారు. రంజాన్ మాసంలో ఆచరించే ప్రార్థనలు, ఉపవాసం క్రమశిక్షణను ఆధ్యాత్మికతను పెంపొందిస్తుందని ఈద్-ఉల్-ఫితర్ సందర్భంగా ముస్లింలు తమ పవిత్ర ప్రార్థనలతో అల్లా దీవెనలు పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట మండల అధ్యక్షులు ఎద్దు సత్యం, మాజీ కౌన్సిలర్లు శ్రీలత, సమ్మెట సుధీర్, తుమ్మల రవీందర్, రామకృష్ణ, మాజీ జడ్పీటీసీ సారంగపాణి, మజీద్ కమిటీ అధ్యక్షులు ఎం



ఎ.రహీమ్,కమిటీ కార్యదర్శి ఎండీ షబ్బీర్, మాజీ కోఆప్షన్ మెంబెర్ ఎండీ. అన్వర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చిదురాల కుమారస్వామి, ఎండి ఆఫ్సర్, గుజ్జా రవీందర్ రెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షుడు తాళ్లపల్లి యాదగిరి, నల్లతీగల రవి, కమిటీ సభ్యులు జలీలుద్దీన్, మార్కెట్ కమిటీ మెంబర్ గంగాధర్, మండల మైనారిటీ అధ్యక్షులు ఎండి అక్బర్ మరియు ఎండి సోహెల్, ఎస్కే షబ్బీర్, ఎర్ర శ్రీకాంత్, ఎర్ర ప్రేమ్ రాజ్, సమ్మెట శ్రీనివాస్, రఫిక్ మరియు మైనారిటీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మునిసిపల్ మాజీ చైర్మన్ దాసోజు రామకృష్ణ పరామర్శ



శుభోదయం న్యూస్, (పరకాల నియోజకవర్గం) : పరకాల మున్సిపల్ రెండో వార్డు మాజీ కౌన్సిలర్ ఒంటేరు సారయ్య ని పరామర్శించిన పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటీ సభ్యులు మున్సిపల్ మాజీ చైర్మన్ సోదా రామకృష్ణ లిఈరోజు పరకాల మున్సిపల్ 2వ వార్డు మాజీ కౌన్సిలర్ ఒంటేరు సారయ్య మూడు రోజుల క్రితం టూ వీలర్ (బైకు) నుండి స్కిడ్ అయి కింద పడిపోగా కాలుకు గాయాలు కాగా ఈరోజు వారిని పరామర్శించి ఓదార్చిన పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటీ సభ్యులు మున్సిపల్ మాజీ చైర్మన్ సోదా రామకృష్ణ ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు కొయ్యడ శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటీ సభ్యులు మున్సిపల్ మాజీ కౌన్సిలర్స్ పోరండ్ల సంతోష్, నల్లెల్ల అనిల్ కుమార్, పసుల రమేష్, బండి సదానందం గౌడ్, మార్క రఘుపతి గౌడ్, ఏకు రాజు, తదితరులు పాల్గొన్నారు.

## : బీసీ కులాల స్థితిగతులు తెలుసుకునేందుకు పర్యటన

## ప్రభుత్వానికి నివేదిక అందిస్తాం బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్



తెలంగాణ స్టేట్ బ్యూరో కడిదల రామారావు (శుభోదయం న్యూస్): బీసీ కులాలలోని పిచ్చగుంట్ల, బుడబుక్కల, దొమ్మరి, తమ్మల కులాల స్థితిగతులను తెలుసుకునేందుకు తాము ఇక్కడికి వచ్చామని బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్ తెలిపారు. రాష్ట్ర బీసీ కమిషన్ చైర్మన్ జీ నిరంజన్, సభ్యులు రాపోలు జయప్రకాష్, తిరుమలగిరి సురేందర్, శ్రీమతి రంగు బాలలక్ష్మి బుధవారం వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం ఆలయ చైర్మెన్ గెస్ట్ హౌస్ ఆవరణలో మీడియా సమావేశంలో మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల సోషియో, ఎకనామిక్ కుల గణన సర్వే నిర్వహించి, అసెంబ్లీ లో బీసీల రిజర్వేషన్ పెంపు బిల్లు ఆమోదించిందని వెల్లడించారు. తమ కులం పేరు విద్యాలయాలు, ఉద్యోగ స్థలాల్లో పిలుచు కునేందుకు ఇబ్బంది పడుతున్నామని, ప్రత్యామ్నాయ పేరు ఇవ్వాలని పిచ్చగుంట్ల, బుడబుక్కల, దొమ్మరి వారు విజ్ఞప్తులు అందజేశారని వివరించారు. వారి కులాల పేరు మార్పు కోసం ఇప్పటికే ఆయా కులాల ప్రతినిధులతో చర్చించామని తెలిపారు. విజ్ఞప్తులు అందజేసిన వారి స్థితిగతులు నేరుగా తెలుసుకునేందుకు జిల్లా పర్యటనకు తాము వచ్చామని చైర్మెన్ పేర్కొన్నారు. పరిశీలన అనంతరం ఈ విషయాన్ని రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని స్పష్టం చేశారు. జిల్లాలోని వేములవాడ, సిరిసిల్ల లోని పలు ప్రాంతాల్లో పర్యటిస్తామని వివరించారు.కార్యక్రమంలో బీసీ సంక్షేమ అధికారి రాజ మనోహర్ రావు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కొండా వారసురాలు సుస్మితా పటేల్ జన్మదిన వేడుకలు



తెలంగాణ స్టేట్ బ్యూరో కడిదల రామారావు (శుభోదయం న్యూస్): పరకాల నియోజకవర్గం సంగెం మండలంలో కొండా సుష్మిత పటేల్ జన్మదిన వేడుకలు ఒక జాతర తలపించే విధంగా తరలివచ్చిన నాయకులు కార్యకర్తలు ప్రజానీకం కొండ నినాదాలతో మారుమోగిన సంగె%శీ% ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని రాబోయే రోజుల్లో గొప్ప నాయకురాలు కావాలని కొండగిరి సాయినాథ కోట గండి మైసమ్మ తల్లిని వేడుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకులు అదేవిధంగా మాజీ ప్రజా ప్రతినిధులు కడిదేల కట్టస్వామి యాదవ్ ( కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ) మాందాడి లక్ష్మారెడ్డి ( వరంగల్ జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి) శేవ్వా మొగిలి యాదవ్ ( కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు) ( సంగెం మాజీ సర్పంచి గుండేటి ఎల్లన్న) ఏఐసీసీ ఎన్ రోలర్ కడారి శ్రీనివాస్ యాదవ్,ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు మెట్టు పెల్లి ఏలియా (మాజీ సర్పంచ్) గణిపాక ఉప్పలయ్య బొజ్జ మధు అప్పల కవిత మహిళా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షురాలు కాగితాల ఓంకార్ జన్ను చందులాల్ కుమారస్వామి రమేష్ రాజకుమార్ ఆకుల నరేందర్ ఈ కార్యక్రమంలో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు సంగెం అంబేద్కర్ సెంటర్లో పండ్లు స్వీట్లు పంచడం జరిగింది.

## పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి అభివృద్ధి పనులకు శ్రీకారం




తెలంగాణ స్టేట్ బ్యూరో కడిదల రామారావు (శుభోదయం న్యూస్ ): గంగాదేవి పల్లి గ్రామంలోని కాంటాక్ట్ పనులు పరకాల శాసనసభ్యులు రేవురీరి ప్రకాష్ రెడ్డి గారి ఆధ్వర్యంలో కాంట్రాక్టు వర్క్ ప్రారంభం చేయడం జరిగింది. వాటర్ ట్యాంక్ నుండి బొడ్రాయి వద్దకు పైపులై వర్క్ ప్రారంభించడానికి ముఖ్య అతిథులుగా వచ్చినటువంటి డి ఈ మరియు గంగాదేవి పల్లి గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు కూసం రాజమౌళి మండల పార్టీ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కూసం రమేష్ మరియు గంగదేవిపల్లి కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షులు సింగిరెడ్డి నవీన్ వాటర్ కమిటీ అధ్యక్షులు గోనె నాగరాజు వాటర్ కమిటీ కార్యదర్శి మామిడి శెట్టి రాముడు కాంగ్రెస్ కమిటీ యూత్ అధ్యక్షులు న్యాల రాజు మరియు గ్రామంలోని ముఖ్య నాయకులు ప్రజలు ఈ యొక్క కార్యక్రమానికి హాజరు కావడం జరిగింది.

# ఆర్యవైశ్య పేద కుటుంబానికి బియ్యం నిత్యవసర సరుకులు అందజేత




కోదాడ, మార్చి 26, శుభోదయం న్యూస్: కోదాడ పట్టణంలోని జి-పిఈపి సర్వీసెస్ కార్యాలయం నందు వాసవి క్లబ్ ఆర్ఎస్ పైడిమర్రి రామారావు శారద ల పెళ్లిరోజు సందర్భంగా ఆర్యవైశ్య పేద కుటుంబానికి 25 కిలోల బియ్యం, నిత్యవసర సరుకులను అందజేశారు.ఈ సందర్భంగా వాసవి క్లబ్ విజయం కోదాడ మరియు వాసవి క్లబ్ కొమరబండ ఆర్యవైశ్య పెద్దలు పాల్గొని పెళ్లి రోజు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ పైడిమర్రి సతీష్, వాసవి క్లబ్ ప్రెసిడెంట్ సేకు శ్రీనివాసరావు, వాసవి క్లబ్ విజయం ప్రెసిడెంట్ జల్లా జనార్దన్ రావు, వాసవి క్లబ్ కోమరబండ ప్రెసిడెంట్ ఓరుగంటి శ్రీనివాసరావు,ఎర్ర కోటేశ్వరరావు, వెంపటి ప్రసాద్, చండూరు నాగమల్లేశ్వర,రంగా కోటి, హుజూర్నగర్ వాసవి క్లబ్ జెడ్ సి ఉప్పల రామ్ నరేష్, సాయి, కనుమలపూడి శ్రీహరి,పత్తి నరేంద్ర తదితరులు ఆర్యవైశ్య పెద్దలు పాల్గొన్నారు.

# గజ్వేల్ డివిజన్ ఆత్మ కమిటీ చైర్మన్ గా మల్లారెడ్డి



వర్గల్ మండల రిపోర్టర్ విష్ణువర్ధన్ రెడ్డి (శుభోదయం న్యూస్) మార్చ్ 26: సిద్దిపేట జిల్లా గజ్వేల్ డివిజన్ ఆత్మ కమిటీ చైర్మన్ గా మద్దూరి మల్లారెడ్డి బుధవారం బాధ్యతలు స్వీకరించారు. గజ్వేల్ పట్టణంలోని సమీకృత అధికార భవనంలో నీ వ్యవసాయ శాఖ ఏడిఏ కార్యాలయంలో ఆత్మ కమిటీ చైర్మన్ మరియు డైరెక్టర్లు తెలంగాణ కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి బండారు శ్రీకాంత్ రావు ఏడిఏ బాబు నాయక్ సమక్షంలో పదవి బాధ్యతలు స్వీకరించారు. బండారు శ్రీకాంత్ రావు మాట్లాడుతూ ఆత్మ కమిటీ ఆధ్వర్యంలో ప్రభుత్వానికి అధికారులకు సహకరించి రైతులకు సేవ చేయాలన్నారు. ఆత్మ కమిటీ చైర్మన్ మద్దూరి మల్లారెడ్డి మాట్లాడుతూ నాపై నమ్మకంతో పదవి అప్పగించిన సీఎం రేవంత్ రెడ్డికి ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ కి తెలంగాణ కాంగ్రెస్ అధికార ప్రతినిధి బండారి శ్రీకాంత్ రావుకి సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తూముకుంట నర్సారెడ్డి గారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ డైరెక్టర్లు మామిడి కృష్ణ, శాంతం స్వామి, బూరుగుపల్లి యాదగిరి, సింగిరెడ్డి ప్రణయ, మద్దూరి బాల్రెడ్డి, జగ్గరిలత, గజ్వేల్ రామచంద్రారెడ్డి, పాశం సుదర్శన్ రెడ్డి, డాకిరెడ్డి బుచ్చిరెడ్డి, పూల మంజుల, సయ్యద్ బాబా, గుర్రం జయలక్ష్మి, పోలా దుగ్గయ్య, మన్నెగల నాగరాజు, మన్యమైన బహుతి రావు, దుర్గం జానీ గౌడ్, మాదాసు లక్ష్మి, అక్కారం సరోజ, దుంపల పల్లి శ్రావణ్, పబోజి వీరభద్రం, బిండే రాజలింగం గౌడ్, గజ్వేల్ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు యర్ల రాజశేఖర్ రెడ్డి, వర్గల్ మండల సీనియర్ కాంగ్రెస్ నాయకులు భూమ్ రెడ్డి హనుమంత్ రెడ్డి, ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర నాయకులు రాచకొండ ప్రశాంత్, కాంగ్రెస్ పార్టీ లీగల్ సేల్ నాయకులు గోపాలరావు, ఆర్ అండ్ ఆర్ కాలనీ ఏటిగడ్డ కిష్టాపూర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు జయల వేణుగోపాల్ కాంగ్రెస్ నాయకులు మరియు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు

## పంట పొలాలు ఎండుతున్న పట్టించుకోని కాంగ్రెస్ ప్రభుత్వం

## సుర్కంటి శ్రీధర్ రెడ్డి బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు మందోళ్ల గూడెం



మార్చి 26 శుభోదయం రిపోర్టర్ (విడం సాయి కిషోర్ నేత): చౌటుప్పల్ మండలంలో రైతులు వేసిన వరి పంటలు నీళ్లు లేక ఎండిపోతున్న ఈ నాయకులు గానీ ప్రభుత్వ అధికారులు కానీ పట్టించుకోవడం లేదు రైతులు డబ్బులు పెట్టి వాటర్ ట్యాంకుల ద్వారా నీళ్లు పోసి తమ చేనును తడుపుతున్నారు, రైతులు నీళ్లు లేక చాలా ఇబ్బంది పడుతున్నారు చౌటుప్పల్ మండలాన్ని కరువు మండలంగా ప్రకటించి ఎండిపోయిన పంటలకు నష్టపరిహారం అందించాలని బిఆర్ఎస్ పార్టీ నాయకుడు సుర్కంటి శ్రీధర్ రెడ్డి అన్నారు ముఖ్యమంత్రి ఈ ఢిల్లీ టూర్లు బంద్ చేసి పరిపాలన మీద దృష్టి పెట్టాలని అన్నారు.

## సూర్యాపేట జిల్లాకు ధర్మ బిక్షం పేరు పెట్టాలి

## గీత పనివారల సంఘం జిల్లా కార్యదర్శి పందుల యాదగిరి గౌడ్



మార్చి 26 శుభోదయం రిపోర్టర్ (విడం సాయి కిషోర్ నేత): సూర్యాపేట జిల్లాకు బొమ్మగాని ధర్మబిక్షం పెట్టాలని గీతా పనివారాల సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శి పందుల యాదగిరి గౌడ్ అన్నారు



సంస్థాన్ నారాయణపురం మండలం కేంద్రంలో గీత పనివారాల సంఘం ఆధ్వర్యంలో ధర్మబిక్షం 14వ వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ఆయన విచ్చేసి విగ్రహానికి పూలమాల వేసి నివాళిలు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో ముందు నిలబడి పోరాడిన వీరుడని కొనియాడారు నల్గొండ జిల్లాలో పార్లమెంట్ సభ్యులుగా శాసన సభ్యులుగా ప్రాదినిత్యం వహించి జిల్లాలోని వివిధ సమస్యలపై పోరాటాలు చేశాడని కాబట్టి సూర్యాపేట జిల్లాకు ధర్మబిక్షం పేరు పెట్టాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు బద్దం యాదయ్య నీళ్ల గాలయ్య,మొగుదాల సత్తయ్య వీరమల్ల యాదయ్య పాలకూర్ల సతీష్ నీళ్ల యాదయ్య రాపర్తి బుచ్చయ్య సిపిఐ నాయకులు బచ్చన గోని గాలయ్య దుబ్బాక భాస్కర్ కలకొండ సంజీవ చిలువేరు అంజయ్య భీమనపల్లి గాలయ్య బీసీ సంఘం నాయకులు వీరమల్ల

## నిరుపేద చేనేత మృతురాలి కుటుంబానికి హార్థిక సహాయం అందజేసిన అఖిల భారత పద్మశాలి సంఘం





మార్చి 26 శుభోదయం రిపోర్టర్ (విడం సాయి కిషోర్ నేత): పుట్టపాక గ్రామంలో పద్మశాలి చేనేత వితంతువు కార్మికురాలు శ్రీమతి పున్న లక్ష్మమ్మ వయస్సు 65 సం.లు. థైమో ట్యూమర్ వ్యాధితో తేది 20/03/2025 గురువారం రోజున పరమపదించినారు వీరు తెలంగాణ ప్రభుత్వం జియో ట్యాగ్ నెంబర్ గల మగ్గం నేస్తూ జీవనం గడిపేవారుఅఖిలభారత పద్మశాలి సంఘం ట్రస్టు ద్వారా అఖిలభారత పద్మశాలి సంఘం అధ్యక్షులు శ్రీ కందగట్ల స్వామి అందజేసిన రూ. 5000/- ల ఆర్థిక సహాయంను యాదాద్రి భువనగిరి జిల్లా పద్మశాలి సంఘం ఉపాధ్యక్షులు - పుట్టపాక మాజీ సర్పంచ్ సామల భాస్కర్ ద్వారా పద్మశాలి సంఘం పుట్టపాక అధ్యక్షులు గజం హనుమంతు మరియు కార్యవర్గం సమక్షంలో కలసి వారి కుమారుడైన పున్న చంద్రశేఖర్ దంపతులకు అందజేశారు ఈ యొక్క ఆర్థిక సహాయం అందజేసినందున వారి కుమారుడు అఖిల భారత పద్మశాలి సంఘం అధ్యక్షులు కందగట్ల స్వామి ధన్యవాదాలు తెలియజేశారు. అదేవిధంగా సహకరించిన తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం అధ్యక్షులు కమర్తపు మురళి యాదాద్రి భువనగిరి జిల్లా పద్మశాలి సంఘం అధ్యక్షులు శ్రీ చిక్క వెంకటేశ్వర్లు నూతనంగా ఎన్నిక కాబడిన పద్మశాలి సంఘం పుట్టపాక కార్యవర్గానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారుఈయొక్క కార్యక్రమంలో పద్మశాలి సంఘం గౌరవ అధ్యక్షులు తిరందాసు దశరథ ప్రధాన కార్యదర్శి గూడెల్లి బాలరాజు ఉపాధ్యక్షులు గజం వెంకటేశ్వర్లు కోశాధికారి ఐటిపాముల శంకర్ వంగర శ్రీనివాసరావు సామల యాదయ్య కోడి శివరాములు గజం రమేష్ వాసం మహేష్ పానుగంటి నరసింహారావు, గజం శ్రవణ్ కుమార్ గంజి శంకరయ్య పొట్టబత్తిని అంబదాస్ తదితరులు పాల్గొన్నారు.

## న్యాయవాదుల నిరాహార దీక్ష సంఘీభావం తెలిపిన తాజా మాజీ కార్పొరేటర్ కన్నూరి సతీష్ కుమార్




రామగుండం మండలం రిపోర్టర్- తిరుపతి, (శుభోదయం న్యూస్) చంపాపేట లో ఇజ్రాయెల్ అనే న్యాయవాది ని నడిరోడ్డు పై దారుణం గా హత్య చేసిన దోషులను వెంటనే అరెస్ట్ చేయాలని ,అడ్వకేట్ రక్షణ చట్టం తీసుకరావాలని ,41 ఏ .సీఆర్పీసీ ని 30(3) ని అమెండ్ చేయాలని డిమాండ్ చేస్తూ బార్ అసోసియేషన్ ఆధ్వర్యం లో రిలే నిరాహార దీక్ష ప్రారంభం అయ్యాయి. బుధవారం ఖని కోర్ట్ ఎదుట ఏర్పాటు చేసిన రిలే దీక్ష శిబిరాన్ని తాజా మాజీ కార్పొరేటర్ కన్నూరి సతీష్ కుమార్ సందర్శించి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా కన్నూరి సతీష్ కుమార్ మాట్లాడుతూ రోజు రోజుకు న్యాయవాదులపై దాడులు పెరిగి పోతున్నాయని, న్యాయం కోసం పాటు పాటుపడే న్యాయవాదులకు రక్షణ లేకపోవడం అత్యంత విచారకరమని,గతంలో అడ్వకేట్ దంపతుల హత్య , నిన్నటికి నిన్న రంగారెడ్డి జిల్లా సీనియర్ న్యాయవాదిని నడిరోడ్డు పై హత్య చేయడం పాశవిక చర్య అని, వెంటనే బాధ్యుల పై చట్టరీత్యా చర్య తీసుకోవాలని, న్యాయవాదుల రక్షణ చట్టాన్ని ఈ అసెంబ్లీ సమావేశం లో బిల్లు ప్రవేశ పెట్టాలని ప్రభుత్వంను డిమాండ్ చేస్తున్నామని, రక్షణ చట్టం బిల్లు ప్రవేశపెట్టేవరకు న్యాయవాదుల పోరాటాలకు పూర్తిగా మద్దతుగా వుంటామని" తెలిపారు. బార్ అసోసియేషన్ అధ్యక్షులు తౌటం సతీష్ తో పాటు నాయకులు సీనియర్ జూనియర్ న్యాయవాదులు నడిపల్లి కిషన్ రావు,చందాల శైలజ, అసంపల్లి రవీందర్, దేశెట్టి అంజయ్య,శ్రీనివాసరావు ,పెర్క మనోహర్ ,జూపాక వెంకట్, మచ్చకుర్తి కుమార్, రాగం శ్రీధర్,పెట్టం వెంకటేశ్వర్లు,కిరణ్ జీ,పులిపాక రాజకుమార్, పూదరి శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

# రామగుండం కార్పొరేషన్ లో గ్రామాల విలీనానికి అసెంబ్లీ ఆమోదం



గోదావరిఖని టౌన్ రిపోర్టర్- సురేష్,(శుభోదయం న్యూస్) రామగుండం నగరపాలక సంస్థలో పరిసర గ్రామాల విలీన ప్రతిపాదనకు అసెంబ్లీ ఆమోదం తెలిపింది. సోమవారం అసెంబ్లీలో తెలంగాణ పంచాయతీ రాజ్ చట్టం పరిధిలోని 79 గ్రామ పంచాయతీల్లో మున్సిపాలిటీలో విలీనం చేసే బిల్లును ఆమోదించారు. ఇందులో రామగుండం నగర పాలక సంస్థలో పరిసర గ్రామాలైన మూడు మండలాలకు చెందిన గ్రామాలను విలీనం చేశారు. పాలకుర్తి మండలం ఎలుకలపల్లిగేటు, రామగిరి మండలం వెంకట్రావుపల్లి, అంతర్గాం మండలం లింగాపూర్, కుందన పల్లి గ్రామపంచాయతీ పరిధిలోని అక్బర్ నగర్ లను రామగుండం కార్పొరేషన్ లో విలీనం చేశారు. త్వరలో రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయనున్నది. ఈ గ్రామ పంచాయతీల పరిధి ఇక రామగుండం కార్పొరేషన్ లోకి రానున్నాయి. త్వరలో జరగబోయే మున్సిపల్ ఎన్నికలు ఈ కార్పొరేషన్ లో జరగనున్నాయి. రామగుండం కార్పొరేషన్ లో ఈ గ్రామాల జనాభా ప్రాతిపదికన రెండు లేక మూడు డివిజన్లు పెరిగే అవకాశం ఉంది.

## ఆస్తి పన్ను మొత్తం మార్చి 31 లోపు చెల్లించి వడ్డీ రాయితీని సద్వినియోగం చేసుకోవాలి

పెద్దపల్లి జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు)

రామగుండం నగరపాలక సంస్థ కమిషనర్ జె.అరుణశ్రీ




రామగుండం మండలం రిపోర్టర్- తిరుపతి, (శుభోదయం న్యూస్) బకాయలతో సహా ఆస్తి పన్ను మొత్తం మార్చి 31 , 2025 లోగా ఒకే సారి చెల్లించి 90 శాతం వడ్డీ మినహాయింపు పొందే సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పెద్దపల్లి జిల్లా అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు ), రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ జె, అరుణ శ్రీ ఒక ప్రకటనలో కోరారు. ఈ మేరకు జి ఓ ఆర్ టి నెం . 154 ఎం ఎ 2 తేదీ: 25.03.2025 ద్వారా ప్రభుత్వ ఉత్తర్వులు జారీ అయ్యాయని పేర్కొన్నారు. మార్చి 31 , 2025 నాటికి ఉన్న ఆస్తి పన్ను బకాయలన్నిటినీ ఏక మొత్తంలో ఒకే సారి చెల్లిస్తేనే వన్ టైమ్ సెటిల్మెంట్ కింద 90 శాతం వడ్డీ రాయితీ వర్తిస్తుందని తెలిపారు.

## వేసవికాలంలో దొంగతనాలపై అవగాహన కల్పించిన సీఐ



వలిగొండ మండల రిపోర్టర్ (శుభోదయం న్యూస్) : యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలో బుధవారం రామన్నపేట సీఐ వెంకటేశ్వర్లు వేసవి కాలంలో దొంగతనాల నివారణ గురించి ప్రజలకి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాత్రి సమయాలలో ఆరు బయట నిద్రించేటప్పుడు ఒంటిపై విలువైన ఆభరణాలు ధరించకూడదని, ఊరికి వెళ్లే సమయాలలో ఇంటిలో విలువైన వస్తువులు, ఆభరణాలు,నగదు ఉంచకూడదని ,బ్యాంక్ లాకర్ లో లేదా భద్రమైన చోట దాచుకోవాలని అన్నారు. ఇంటిలో సీసీ కెమెరాలు సొంతంగా ఏర్పాటు చేసుకొని డివిఆర్ ని రహస్య ప్రదేశాలలో భద్రపరచుకోవాలని సూచించారు. ఎవరి మీదనైనా అనుమానం వస్తే టోల్ ఫ్రీ నెంబర్ 100 /112 కాల్ చేసి సమాచారం అందించాలని తెలిపారు. బ్యాంక్ అకౌంట్, ఎటిఎం కార్డు ,ఓటిపి వివరాలు ఎవరికీ చెప్పొద్దని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వలిగొండ ఎస్సై వి యుగేందర్, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ మత్స్యగిరి లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానంలో హుండి లెక్కింపు



వలిగొండ మండల రిపోర్టర్ (శుభోదయం న్యూస్) : యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని వెంకటపురం గ్రామంలో కొలువైయున్న శ్రీ మత్స్యగిరిలక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానంలో భక్తులు సమర్పించిన కానుకల హుండీలు విప్పి లెక్కించగా 4 నెలల 10 రోజులకు గాను రూ.18,34,671/-లు అక్షరాల పదేనిమిది లక్షల ముప్పై నాలుగు వేల ఆరువందల డెబ్బై ఒక రూపాయలు మరియు శ్రీస్వామి వారి కళ్యాణ కట్నములు ద్వారా రూ.30,380/- ఆదాయము వచ్చినట్లు దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్మన్ కొమ్మారెడ్డి నరేష్ కుమార్ రెడ్డి, కార్యనిర్వాహణాధికారి ఎస్ మోహన్ బాబు తెలిపారు.ఈలెక్కింపు సహాయ కమీషనర్, దేవాదాయ ధర్మదాయ శాఖ,నల్లగొండ వారిచే డిప్యూట్ చేయబడిన నిఖిల్ జూనియర్ అసిస్టెంట్ పర్యవేక్షణలో జరిగింది.ఈహుండీ లెక్కింపు కార్యక్రమంలో దేవస్థానం ధర్మకర్తలు ఆర్.ప్రభాకర్,ఏం. వెంకటేశం,ఏ.అంజయ్య,ఏ.వెంకటేశం,కే.కరుణాకర్ కే.బాలేశ్వర్,బండి రవి, అర్చకులు మరియు సిబ్బంది, శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర సేవా ట్రస్ట్ సభ్యులు మహబూబాబాద్ వారు,భక్తులు,కెనరా బ్యాంకు మేనేజర్ సురేష్ బాబు,వీరేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అంబర్ సింగ్ పార్థివదేహానికి నివాళులు అర్పించి కన్నీరు పెట్టుకున్న - ఎంఎల్ఏ పోచారం





బీర్కూర్, మండలం రిపోర్టర్ (శుభోదయం న్యూస్): బాన్సువాడ గ్రామీణ మండలం దేశాయ్ పేట్ సొసైటీ ఉపాధ్యక్షులు శ్రీ అంబర్ సింగ్ మంగళవారం తన స్వగ్రామమైన రాంపూర్ తాండలో వడ్లు అరబెడుతుండగా గుండెపోటు రావడంతో కుటుంబసభ్యులు నిజామాబాద్ ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందారు.విషయం తెలుసుకున్న బాన్సువాడ ఎంఎల్ఏ ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు మాజీ సభాపతి పోచారం శ్రీనివాసరెడ్డి అంబర్ సింగ్ స్వగ్రామం రాంపూర్ తండాకి వెళ్ళి పార్థివదేహానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించి వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుణ్ణి ప్రార్థించారు. అంబర్ సింగ్ తో తనకున్న అనుబంధాన్ని గుర్తుచేసుకుని కన్నీటి పర్యంతమయిన పోచారం శ్రీనివాస్ రెడ్డి..అనంతరం అంబర్ సింగ్ గారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చి అంతిమ యాత్రలో పాల్గొన్న పోచారం..నియోజకవర్గ నాయకులు, ప్రజాప్రతినిధులు పోచారం గారితో ఉన్నారు.

## నవోదయ కి ఎంపికైన సన్ రైజ్ స్కూల్ విద్యార్థులు.



బీర్కూర్, మండలం రిపోర్టర్ (శుభోదయం న్యూస్): బీర్కూరు మండల కేంద్రంలోని సన్ రైజ్ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు ధనశ్రీ, సమీక్ష నవోదయ పాఠశాలకు ఎంపికైనట్లు పాఠశాల కరస్పాండెంట్ రాజశేఖర్ తెలిపారు. ఈ విషయం తెలుసుకున్న ఎంఈఓ వెంకన్న ఇద్దరు విద్యార్థులను ఘనంగా శాలువాతో సన్మానించి బొకేను అందించడం జరిగింది ఎంఈఓ మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదివి మీ తల్లిదండ్రులకు పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని అన్నారు ఈ కార్యక్రమం లో పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు పనులను పరిశీలిస్తున్న ఎంపీడీవో భానుప్రకాష్.



బీర్కూర్, మండలం రిపోర్టర్ (శుభోదయం న్యూస్): బీర్కూరు మండలం భరంగేడిగి గ్రామం లో ఉపాధిహామీ నిధులు ద్వారా నిర్మిస్తున్న సీసీ రోడ్డు పనులను పరిశీలించిన ఎంపీడీవో భాను ప్రకాష్ ఈ పనులు 30 లక్షల రూపాయలు ఉపాధిహామీ నిధుల ద్వారా నిర్మిస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమం ఎంపీ ఓ మహబూబ్, ఏఈ గోపీనాథ్,కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు గొండ్ల శ్రీనివాస్, ఏఎంసి డైరెక్టర్ గొండ్ల రాజు,వీరప్ప,తదితరులు పాల్గొన్నారు.

## లింగంపేట్ యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు గా బుర్ర రామకృష్ణ గౌడ్ నియమితులైయారు



కామారెడ్డి జిల్లా ప్రతినిధి (శుభోదయం న్యూస్):- లింగంపేట్ మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో ఎల్లారెడ్డి నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సర్దార్ నాయక్ ఆధ్వర్యంలో నూతన కమిటీ చేయటం జరిగింది. లింగంపేట్ మండల యూవజన కాంగ్రెస్ అధ్యక్షుడు గా బుర్ర రామకృష్ణ గౌడ్ ను నియమించారు. ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డి నియోజకవర్గ యూత్ సెక్రటరీ రాందాస్, రాజేశ్వర్ గౌడ్,యువజన సంఘ నాయకులు, లింగంపేట్ మండలం లోని గ్రామాల యూత్ అధ్యక్షులు పాల్గొన్నారు.

## దశ దినకర్మలో పాల్గొన్న డిసిసి ఉపాధ్యక్షులు వాకిటి అనంతరెడ్డి



వలిగొండ మండల రిపోర్టర్ (శుభోదయం న్యూస్) : యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని సంగెం గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బద్దం సంజీవరెడ్డి తండ్రి బద్దం భగవంతురెడ్డి దశదినకర్మలో బుధవారం పాల్గొని వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సమాజానికి ఆదర్శనీయం ధర్మ భిక్షం జీవితం.. తుర్క కాశ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎస్కే బడేసాబ్



సంస్థాన్ నారాయణపురం మండలం శుభోదయం న్యూస్ రిపోర్టర్ (విడం సాయి కిషోర్ నేత): జీవితాన్ని అసమానతలు రూపుమాపేందుకు పేదవర్గాల ఉద్ధరణ సామాజిక న్యాయం కోసం అంకితం చేసిన మహనీయుడు సర్గీయ కామ్రేడ్ బొమ్మగాని ధర్మభిక్షం ఆయన పోరాటం,నిస్వార్థ సమాజ సేవ నేటి రాజకీయ నాయకులకు,యువతకు గొప్ప స్ఫూర్తి పాఠం.26 మార్చి 14 వ వర్ధంతి సందర్భంగా జనగాం గ్రామంలో ధర్మభికం విగ్రహానికి తుర్క కాశా కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎస్కే బడేసాబ్ పూలమల వేసి నివాళులు అర్పించడం జరిగింది అనంతరం బడేసాబ్ మాట్లాడుతూ కామ్రేడ్ బొమ్మగాణి ధర్మభిక్షం విద్యార్థి దశలోనే నిజాంను ఎదిరించిన ఆయన కమ్యూనిస్టు యోధుడిగా రాజకీయ నేతగా అందించిన సేవలు చిరస్మరణీయం అని అన్నారు తెలంగాణ సాయుధ పోరాటంలో కీలక పాత్ర పోషించి నిజాం రాజ్యంలో రైతులు, కార్మికులపై జరిగిన అన్యాయాలకు వ్యతిరేకంగా ఉద్యమించారు అని ఈ పోరాటంలో భాగంగా ఆయన ఐదున్నరేండ్లు జైలుశిక్ష అనుభవించారని కార్మికుల హక్కుల కోసం ధర్మభిక్షం అలుపెరగని పోరాటం చేశారనీ బడేసాబ్ అన్నారు నాగార్జునసాగర్ ప్రాజెక్టు నిర్మాణ సమయంలో లక్ష మంది కార్మికులతో చారిత్రాత్మక సమ్మె నిర్వహించారు.వారికి కూలీ పెంపు,అందాల్సిన సౌలత్లు సాధించారు అలాగే గీత కార్మికుల సంక్షేమం కోసం ఆంధ్రప్రదేశ్ గీత పనివార్ల సంఘాన్ని స్థాపించి గీత వృత్తిని శాస్త్రీయంగా డెవలప్ చేసి తాటి ఈత చెట్ల నీరా నుంచి చక్కెర బెల్లం చాక్లెట్లు కూల్ డ్రింక్స్ వంటి ఉత్పత్తులను తయారు చేయాలని వాటి ఉత్పత్తిని గ్రామీణ పరిశ్రమగా మార్చాలని కలలు కన్నారన్నారు తాటి ఈత చెట్లు ఎక్కుతూ కింది పడిపోయి చనిపోయిన దివ్యాంగులుగా మారిన గీత కార్మికులకు ఎక్స్గ్రేషియా సాధించడంలో ఆయన ప్రధాన పాత్ర పోషించారనీ అలాగే తెలుగు ఉర్దూ ఇంగ్లీష్ హిందీ భాషల్లో అద్భుతమైన వక్తగా పేరుగాంచిన ధర్మభిక్షం స్వాతంత్ర్య ఉద్యమం సమయంలో జర్నలిస్టుగా కూడా పనిచేశారనీ 'మీజాన్', 'రయ్యత్', 'గోల్కొండ' పత్రికలకు తన రచనలు అందించారన్నారు నల్గొండ జిల్లా ప్రజలు ఆయనను మూడుసార్లు ఎమ్మెల్యేగా ఎంపీగా గెలిపించారన్నారు ధర్మభిక్షం ఆశయాలు సమానత్వ సిద్ధాంతంపై ఆధారపడి ఉన్నాయి అని అధికార వికేంద్రీకరణ ఉండాలనేది ఆయన ప్రధాన ఆశయం అని సమాజంలో ఆర్థిక సామాజిక అసమానతలు ఉండకూడదని, సోదరభావం ఉండాలని భావించారన్నారు రాజకీయ అధికారాన్ని ప్రజల సంక్షేమం కోసం ఉపయోగించాలని అది కొంతమంది చేతుల్లో కేంద్రీకృతం కాకూడదని ఆయన గట్టిగా నమ్మారని ఈ ఆశయాలే ఆయన్ను ప్రజలకు తమవాడిగా మార్చాయి ఒక లీడర్గా సమాజ సేవకుడిగా ఆదర్శవంతమైన జీవితాన్ని గడిపిన ఆయన నేటితరానికి ఒక గొప్ప మార్గదర్శి అని యువత రాజకీయ నాయకులు సమాజ సేవకులు కామ్రేడ్ ధర్మ భిక్షం ను ఆదర్శంగా తీసుకుని సమాజ సేవలో ముందు ఉండాలి అని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు షేక్ కైసర్ నారాయణపురం మండలం యువజన కాంగ్రెస్ సీనియర్ నాయకులు నాతి లక్ష్మణ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సాంబశివుని 14వ వర్ధంతి వేడుక ముఖ్యఅతిథిగా భువనగిరి మాజీ శాసన సభ్యులు పైళ్ల శేఖర్ రెడ్డి



వలిగొండ మండల రిపోర్టర్ (శుభోదయం న్యూస్) : యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని దాసిరెడ్డిగూడెం గ్రామా నివాసి మావోయిస్టు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బిఆర్ఎస్ మాజీ పోలిట్ బ్యూరో సభ్యుడు ఐలయ్య ఏలియా సాంబశివుడి 14వ వర్ధంతి వేడుకలను దాసిరెడ్డిగూడెం గ్రామంలో భువనగిరి మాజీ శాసనసభ్యులు పైళ్ల శేఖర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని సాంబశివుని స్థూపానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించి వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మాజీ మావోయిస్టు నాయకుడు బిఆర్ఎస్ మాజీ పోలిట్ బ్యూరో సభ్యుడు సాంబశివునినీ రాష్ట్రంలో అరాచకాలు సృష్టిస్తూ ప్రజలను భయభ్రాంతులను చేస్తూ నడిపిస్తున్న ముఠా నాయకుడు నయీమ్ అనుచరులచే గత 14 సంవత్సరాల కిందట తెలంగాణ ధూంధాం కార్యక్రమంలో పాల్గొని వస్తుండగా గోకారం స్టేజి వద్ద నయీం ముఠా సభ్యులు అతి దారుణంగా నరికి చంపిన విషయం రాష్ట్ర ప్రజలందరికీ భయభ్రాంతులకు గురిచేసినది నయీమ్ అనుచరుల ఆగడాలు అంతే లేని సమయంలో మావోయిస్టు రాష్ట్ర ప్రధాని కార్యదర్శిగా ఉంటూ అతని ఆగడాలను ఎదిరిస్తూ ఉండేవాడని అతను అనారోగ్య కారణాల దృశ్య ప్రభుత్వానికి లొంగిపోయిన విషయం రాష్ట్ర ప్రజలకు తెలుసునని టిఆర్ఎస్ పార్టీ ఉదృతంగా తెలంగాణ ఉద్యమం సాగుతున్న సమయంలో లొంగిపోయిన తదనంతరం టిఆర్ఎస్ పార్టీలో చేరాడు, చేరిన కొద్ది రోజులలోనే బిఆర్ఎస్ అధినాయకుడు కల్వకుంట్ల చంద్రశేఖర రావు అతనికి పోలిట్ బ్యూరో సభ్యులుగా పదవి ఇవ్వడం జరిగింది. అనంతరం అతడు పార్టీలో చురుగ్గా పాల్గొంటూ ఇలా ప్రతి వేదికలలో తెలంగాణకు జరిగిన అన్యాయాల గురించి వివరంగా వివరించేవాడని తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అయినచో తెలంగాణ రాష్ట్ర ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని తెలంగాణ ఉద్యమాన్ని ఉదృతంగా నడిపించడానికి తన వంతు కృషి చేసేవాడని ఆయన అన్నారు. అనంతరం బీసీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ దూదిమెట్ల బాలరాజు మాట్లాడుతూ సాంబశివుడు టిఆర్ఎస్ పార్టీకి వచ్చిన కొన్ని రోజులలోనే పొలిటి బ్యూరో సభ్యులుగా నియమించడం జరిగినది. ఎస్సీ బీసీ బడుగు బలహీన వర్గాల అనగారిన వర్గాలకు అతను ఎంతో మేలు చేశాడని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ ఎస్ జిల్లా అధ్యక్షుడు కంచర్ల రామకృష్ణారెడ్డి మండల పార్టీ అధ్యక్షులు తుమ్మల వెంకటరెడ్డి రాష్ట్ర నాయకులు పైళ్ళ రాజ వర్ధన్ రెడ్డి మాజీ జెడ్పిటిసి మొగుళ్ళ శ్రీనివాస్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కూనపూరి కవిత మాజీ మండల పార్టీ అధ్యక్షులు దేగల పాండు యాదవ్ కొమిరెల్లి సంజీవరెడ్డి రాష్ట్ర నాయకులు జిల్లా నాయకులు మండల నాయకులు సాంబశివుని కుటుంబ సభ్యులు,అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## డంపు యార్డ్ మాకొద్దు 50వరోజు అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం సమర్పించిన జేఏసీ నాయకులు



గుమ్మడిదల : (శుభోదయం న్యూస్)గుమ్మడిదల మున్సిపాలిటీ పరిధిలోని ప్యారా నగర్ నల్లవల్లి డంప్ యార్డ్ వ్యతిరేకంగా గుమ్మడిదలలో 50వ రోజు రిలే నిరాహార దీక్షలు కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహనికి వినతి పత్రం అందజేశారు. నిరాహార దీక్షలో మున్నూరు కాపు సంఘం పాల్గొన్నారు. ఈ సందర్భంగా జేఏసీ నాయకులు గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ డంపు యార్డ్ కలుషితంతో ఈ ప్రాంతం నాశనం అవుతుందని ప్రజలు మొరపెట్టుకున్న ప్రభుత్వం స్పందించకపోవడం బాధాకరం అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ కుమార్ గౌడ్, రాష్ట్ర రైతు సంఘం మాజీ మంద బలరాం రెడ్డి,రైతు సంఘం అధ్యక్షులు అమ్మగారి సదానంద రెడ్డి, వర్తక సంఘం ఆకుల సత్యనారాయణ, రైతు సంఘం మాజీఅధ్యక్షుడు పోచుగారి మోహన్ రెడ్డి, రవీందర్ రెడ్డి, భాస్కరరెడ్డి, ఆకుల భిక్షపతి సంఘం ప్రతినిధులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ఊర చెరువు కట్టకు వెంటనే మరమ్మత్తులు చేయాలి వాయిలసింగవరం గ్రామ రైతుల డిమాండ్



అనంతగిరి. మార్చి.26 శుభోదయం న్యూస్: అనంతగిరి మండల ఫరిధిలో గల వాయిలసింగవరం గ్రామ ఊరు చెరువు కట్టకు వెంటనే యుద్ధప్రాతిపదికన మరమ్మత్తులు చేయాలని వాయిలసింగవరం గ్రామ రైతులు డిమాండ్ చేశారువారు ఈరోజు చెరువు కట్టను పరిశీలించి మాట్లాడుతూ గత వర్షాకాలం సీజన్ లో ఊర తూము దగ్గర దెబ్బతిన్న కట్టకు ఇంత వరకు మరమ్మత్తులు చేయలేదని ఆరోపించారు చెరువు కట్ట మరమ్మత్తులు చేయని పక్షంలో చెరువు కట్ట తెగిపోయే ప్రమాదం ఉందని అన్నారు ఇప్పటికైనా అధికారులు వెంటనే స్పందించి చెరువు కట్టకు మరమ్మత్తులు చేయాలని వారు అన్నారుఈ కార్యక్రమంలో రైతులు గద్దె రామారావు కొల్లు సుబ్బారావు జొన్నలగడ్డ సైదులు రేవూరి శ్రీనివాసరావు రేవూరి సైదులు కంటు శ్రీకాంత్ వీరబోయిన వెంకటేశ్వర్లు రేవూరి చంద్రయ్య పులకాని శ్రీను తెలగపల్లి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## మోత్కూర్ గ్రామంలో చలివేంద్రం ఏర్పాటు... చలివేంద్రం ఏర్పాటు చేయడం పట్ల వర్షం వ్యక్తం చేసిన గ్రామస్తులు....



దోమ, మండల రిపోర్టర్ శుభోదయం న్యూస్: వేసవికాలం సమీపించడంతో గ్రామంలోని ప్రజలకు దాహం తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు చేశామని సెక్రటరీ రవీందర్ రెడ్డి మోత్కూర్ గ్రామంలో బుధవారం చలివేంద్రం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో శంకర్ ఎన్టీఆర్,కారోబార్ అంజిలయ్య, రాములు, ఖాదీర్, పెంటయ్య, మొగులయ్య, జంగయ్య,మల్లేశం, గ్రామపంచాయతీ సిబ్బంది, గ్రామస్తులు,తదితరులు ఉన్నారు.

## డిప్యూటీ ఎమ్మార్వో కి దళిత సంఘాల ఆధ్వర్యంలో ఘన సన్మానం



దోమ, మండల రిపోర్టర్ శుభోదయం న్యూస్: స్వయం కృషితో ఉద్యోగం సంపాదించి దళితులలో ఆణి ముత్యం లా పదోన్నతి పొందిన అనిల్ బాబు కు దళిత సంఘాల నుండి హర్షం వ్యక్తం చేశారు. బుధవారం దోమ మండల దళిత సంఘాల ఆధ్వర్యంలో పరిగిలో నూతన డిప్యూటీ ఎమ్మార్వోగా పదవి బాధ్యతలు చేపట్టిన అనిల్ బాబుకు హార్థిక శుభాకాంక్షలు తెలియజేసి శాలువా పూలమాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా దోర్నాలపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ.... చిన్నతనం నుండి ఎంతో ఓర్పు నేర్పును కలిగి ఉండి ఎంతో కష్టపడి క్రమశిక్షణకు లోబడి చదువుతూ ఉద్యోగం సాధించిన నా చిన్ననాటి మిత్రుడు డిప్యూటీ తాసిల్దారుగా పదోన్నతి పొందినందుకు చాలా గర్వంగా ఉందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా కో కన్వీనర్ సాలిటి వెంకటయ్య, దోమ మండల ఉపాధ్యక్షులు బొంపల్లి వెంకటేష్, ప్రధాన కార్యదర్శి దోర్నాలపల్లి శ్రీనివాస్, ఉపాధ్యాయులు మంచన్నపల్లి శ్రీనివాస్, వెంకటేష్ తదితరులు పాల్గొనడం జరిగింది.

## వైభవంగా నల్ల గంగమ్మ జాతర



శ్రీకాళహస్తి మండల రిపోర్టర్ బాబు (శుభోదయం న్యూస్) : పట్టణంలోని బహదూర్ పేటలో ఉన్న నల్ల గంగమ్మ జాతర బుధవారం వైభవంగా జరిగింది.ఈ సందర్భంగా నల్ల గంగమ్మ ఆలయం నుంచి ఉత్సవ మూర్తిని ఊరేగింపుగా తీసుకెళ్లి పూజలు నిర్వహించారు.ఆ తర్వాత భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు. మొక్కుబడి ఉన్న భక్తులు మట్టి కుండలు నెత్తిన పెట్టుకుని, వేప మండలతో వచ్చి అమ్మవారికి ప్రదక్షిణలు చేసి కుండలు పగలగొట్టి మొక్కులు తీర్చుకున్నారు. స్థానికులే కాకుండా పట్టణంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు.సాయంత్రం తర్వాత ఊరేగింపు నిర్వహించి నిమజ్జనం చేశారు. ఈ సందర్భంగా అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు.

## నల్లగంగమ్మ సేవలో ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి





శ్రీకాళహస్తి, మండల రిపోర్టర్ బాబు (శుభోదయం న్యూస్): శ్రీకాళహస్తి పట్టణం బహదూర్ పేటలో వెలసిన నల్లగంగమ్మ సేవలో బుధవారం స్థానిక శాసనసభ్యులు బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి పాల్గొన్నారు. బహదూర్ పేటలో నల్లగంగమ్మ అమ్మవారి జాతర వైభవంగా జరిగింది. ఈ వేడుకలకు హాజరైన బొజ్జల వెంకటసుధీర్ రెడ్డికి ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. అదేవిధంగా అమ్మవారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నేతలు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## మాజీ సీఎంను కలసిన పఠాన్ ఫరీద్



శ్రీకాళహస్తి, మండల రిపోర్టర్ బాబు (శుభోదయం న్యూస్):వైసీపీ అధినేత మాజీ సీఎం వై.ఎస్ జగన్మోహన్ రెడ్డిని బుధవారం తాడేపల్లెలో శ్రీకాళహస్తి నియోజకవర్గం వైసీపీ మైనార్టీ సెల్ అధ్యక్షులు పఠాన్ ఫరీద్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వైఎస్ జగన్ కు కలంకారీ శాలువా కప్పి బొకే అందజేశారు. తనకు పదవి ఇచ్చినందుకు సంతోషంగా ఉందని...జన్మాంతం రుణపడి ఉంటానని పఠాన్ ఫరీద్ ఈ సందర్భంగా అన్నారు. వైఎస్ జగన్మోహన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

## నీలకంఠేశ్వరస్వామి సేవలో జయేంద్ర సరస్వతి



తొట్టంబేడు రిపోర్టర్ బాబు (శుభోదయం న్యూస్): తొట్టంబేడు మండలంలోని తంగేళ్లపాళెంలో వెలసిన నీలకంఠేశ్వరస్వామిని బుధవారం కంచి పీఠాధిపతి జయేంద్ర సరస్వతి దర్శించుకున్నారు. శ్రీకాళహస్తి మాజీ శాసనసభ్యులు ఎస్సీవీనాయుడు ఈయనకు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం తంగేళ్లపాళెం వాసులు జయేంద్ర సరస్వతికి శాస్త్రోక్తంగా పాదపూజ చేశారు. జయేంద్ర సరస్వతి గ్రామస్తులను ఆశీర్వదించి తీర్థప్రసాదాలు ఇచ్చారు. నూతన ఆలయం నిర్మించడం కన్నా పురాతన ఆలయాన్ని జీర్ణోద్ధారణ చేసి నిర్వహణ చేయడం ఎంతో పుణ్యఫలమని ఈ సందర్భంగా జయేంద్ర సరస్వతి అభిప్రాయపడ్డారు. మనుషులు సన్మార్గంలో జీవించాలన్నారు. వాయులింగేశ్వరుడు కొలువుతీరిన ఈ ప్రాంతాలు శైవాలయాలకు నిలయమన్నారు. వాయువును నియంత్రించడం ఎంత కష్టమో... మనసును నియంత్రించడం కూడా అంతే కష్టమన్నారు. దీనికోసం సాధన చేసి ధ్యానం ద్వారా భగత్ సంకల్పం చేయాలన్నారు. మనిషికి ఆశ ఉండాలని దురాశ ఉండరాదన్నారు. ప్రతి గ్రామంలోనూ ధర్మం పాటించాలన్నారు. శంకరాచార్యుల పర్యటించిన ఈ ప్రాంతంలో ధర్మం వర్ధిల్లాలని... పుణ్యం రావాలంటే భక్తి, దానం, ధర్మం, సేవ చేయాలన్నారు. మంచి కుటుంబ వ్యవస్థ మన హిందూ సంస్కృతిని పెంపొందిస్తాయన్నారు. మానవులు మంచి మార్గంలో సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ఎస్సీవీనాయుడుతో పాటు గ్రామస్తులు, స్థానిక ప్రముఖులు పాల్గొన్నారు.

## ముక్కంటి హుండీ ఆదాయం రూ.2.58కోట్లు



శ్రీకాళహస్తి, జర్నలిస్ట్ బాబు(శుభోదయం న్యూస్): శ్రీకాళహస్తీశ్వరస్వామి ఆలయ హుండీ ఆదాయం రూ.2,58,89,511 వచ్చింది. ఆలయ కార్యనిర్వహణాధికారి టి.బాపిరెడ్డి పర్యవేక్షణలో బుధవారం హుండీ ఆదాయం లెక్కించారు. ప్రధాన హుండీలతో పాటు పరివార దేవతల వద్ద ఉన్న హుండీల ద్వారా పైఆదాయంతో పాటు 132.2గ్రాముల బంగారం, 714.3కిలోల వెండి, 193 నోట్లు విదేశీ కరెన్సీ వచ్చింది. ఈ ఆదాయం గత నెల 13వ తేదీ నుంచి 41రోజుల వ్యవధిలో వచ్చినట్లు ఆలయ అధికారులు తెలిపారు.

# రామ్ 'సాగర్' కథ ఎంతవరకు వచ్చింది?










మొన్నటివరకు మాస్ సినిమాలతో కొనసాగిన హై ఎనర్జిటిక్ హీరో రామ్ పోతినేని నెక్స్ట్ రొమాంటిక్ లవ్ డ్రామా సినిమాతో మళ్ళీ ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాడు. లవర్ బాయ్ గా వచ్చిన ప్రతీసారి కూడా రామ్ మంచి హిట్ అందుకున్నాడు. ఇక ఈసారి %ా% మహేష్ బాబు దర్శకత్వంలో చేస్తున్న సినిమా కూడా అలాంటిదే. ఇప్పటికే విడుదలైన లుక్ కూడా పాజిటివ్ వైబ్స్ క్రియేట్ చేస్తోంది. ఇందులో రామ్ సాగర్ అనే పాత్రలో కనిపించబోతున్నాడు. ఇక నాన్ స్టాప్ గా సినిమాకి సంబంధించిన షూటింగ్ పనులు కొనసాగుతున్నాయి. ఈ సినిమా మొదటి షెడ్యూల్ కంప్లీట్ చేసి, రెండో షెడ్యూల్ కోసం రాజమండ్రికి వెళ్లిన యూనిట్ అక్కడ భారీగా షూటింగ్ నిర్వహించింది. ఇప్పటికే ఈ సినిమాపై భారీ అంచనాలు ఉన్నాయి. మాస్ హీరో రామ్ పోతినేని మళ్లీ తన ఎనర్జీతో ప్రేక్షకులను అలరించడానికి సిద్ధమవుతున్నాడు. రాజమండ్రిలో మొత్తం 34 రోజులు పాటు షెడ్యూల్ జరిగింది. అక్కడ ప్రకృతి అందాల మధ్య కీలక సన్నివేశాలను తెరకెక్కించారు. నాన్ స్టాప్గా జరిగిన ఈ షెడ్యూల్లో రెండు పాటలు, భారీ యాక్షన్ సీక్వెన్స్, ప్రధాన డైలాగ్ సీన్స్ చిత్రీకరించారు. యూనిట్ డెడికేషన్తో రాత్రి పగలు షూటింగ్ నిర్వహించడం విశేషం. ఈ. లవ్ సినిమాలో కాస్త యాక్షన్ టచ్ కూడా ఉండబోతున్నట్లు అర్థమవుతుంది. హీరోయిన్గా భగ్యశ్రీ బోర్సే ఈ చిత్రంలో నటిస్తుండగా, ఆమె పాత్రకు మంచి ప్రాధాన్యత ఉంటుందని సమాచారం. ఈ షెడ్యూల్లో రావు రమేష్, మురళీ శర్మ లాంటి సీనియర్ నటులతో పాటు సత్య, రాహుల్ రామకృష్ణ, వీటీవీ గణేష్ లాంటి పాపులర్ యాక్టర్స్ పాల్గొన్నారు. వీరి పాత్రలు కూడా ఈ చిత్రానికి ప్రత్యేక ఆకర్షణగా నిలవనున్నాయని తెలుస్తోంది. మైత్రీ మూవీ మేకర్స్ భారీ ప్రొడక్షన్లో ఈ చిత్రం తెరకెక్కుతుండటంతో, సినిమాపై మరింత హైప్ పెరిగింది. మార్చి 28 నుంచి మరో కొత్త షెడ్యూల్ స్టార్ట్ కానుంది. ఈసారి లొకేషన్ హైదరాబాద్. ఇక్కడ మరింత రిచ్ విజువల్స్తో సినిమాను తెరకెక్కించేందుకు ప్లాన్ చేస్తున్నారు. ముఖ్యంగా క్లైమాక్స్ యాక్షన్ ఎపిసోడ్స్, ఎమోషనల్ సీన్స్ కోసం ఈ షెడ్యూల్లో ప్లాన్ చేశారు. దర్శకుడు మహేష్ బాబు పీ ఈ చిత్రాన్ని ప్రేక్షకులకు కొత్త తరహా అనుభూతిని అందించేలా మలచుతున్నారని టాక్. ఇక సినిమాకు వివేక్-మెర్విన్ మ్యూజిక్ అందిస్తున్నారు.

# సినిమా చిత్రం

## క్యూట్ కీర్తి భలే ఉన్నావే!



కేరళలో పుట్టినప్పటికీ తమిళనాడులో ఎక్కువ సినిమాలు చేయడంతో కీర్తి సురేష్కి తమిళ్ ముద్దుగుమ్మ అనే పేరు పడింది. ఇండస్ట్రీలో తన వారు ఉండటంతో ఆఫర్లు ఈజీగానే వచ్చినా సక్సెస్లు మాత్రం అంత ఈజీగా రాలేదు. కెరీర్ ఆరంభం నుంచి నటిగా తనను తాను నిరూపించుకుంది. ఆకట్టుకునే అందం ఈ అమ్మడి సొంతం కావడంతో పాటు నటిగా ప్రతిభ కనబర్చడంతో ఇండస్ట్రీలో స్టార్ హీరోయిన్గా నిలిచింది. సాధారణంగా కమర్షియల్ హీరోయిన్స్ అంటే స్కిన్ షో చేసి, రొమాంటిక్ సీన్స్ చేయాల్సి ఉంటుంది. కానీ కీర్తి సురేష్ మాత్రం స్కిన్ షో కి కెరీర్ ఆరంభం నుంచి దూరంగా ఉంటూ వచ్చింది. ఇప్పటికీ చాలా పద్ధతిగా స్కిన్ షో చేయకుండానే సినిమాలు చేస్తూ వస్తుంది. స్కిన్ షో చేయకుండా హీరోయిన్గా ఇన్నాళ్లు కొనసాగడం అనేది చాలా అరుదుగా చూస్తూ ఉంటాం. కానీ కీర్తి సురేష్ మాత్రం మహానటి తో పాటు పలు సినిమాల్లో తన నటనతో మెప్పించి స్టార్ హీరోయిన్గా నిలిచింది. తక్కువ సమయంలోనే తెలుగు, తమిళ్ ఇతర భాషల్లోనూ సినిమాలు చేయడం ద్వారా పాపులారిటీని సొంతం చేసుకుంది. ఈమధ్య కాలంలో హిందీ సినిమాల్లోనూ నటించడం ద్వారా బాలీవుడ్లో మంచి గుర్తింపు సొంతం చేసుకుంది. బేబీ జాన్ సినిమాతో బాలీవుడ్లో హీరోయిన్గా ఎంట్రీ ఇచ్చిన కీర్తి సురేష్ మరిన్ని సినిమాలు చేసేందుకు ఆసక్తిగా ఎదురు చూస్తుంది. మొదటి సినిమా నిరాశ పరచినా వెంటనే ఒక హిందీ వెబ్ సిరీస్లో నటించే అవకాశాన్ని దక్కించుకుంది. సాధారణంగా హీరోయిన్స్ స్కిన్ షో ఫోటోలు షేర్ చేసి సోషల్ మీడియాలో వైరల్ అవుతూ ఉంటారు. కానీ కీర్తి సురేష్ మాత్రం స్కిన్ షో చేయకుండానే ఫోటోలను షేర్ చేస్తూ వైరల్ అవుతూ ఉంటుంది. తాజాగా కీర్తి సురేష్ మరోసారి క్యూట్ ఫోటోలు షేర్ చేయడం ద్వారా వైరల్ అవుతోంది. సింపుల్ డ్రెస్లో లూజ్ హెయిర్తో క్యూట్ స్మైల్తో పిచ్చెక్కించే విధంగా కీర్తి సురేష్ లుక్ ఉంది. ఈ స్థాయిలో అందంగా ఉన్న కీర్తి సురేష్ ఇంత త్వరగా పెళ్లి చేసుకోవడం బాధగా ఉంది అంటూ కొందరు సరదాగా సోషల్ మీడియాలో కామెంట్ చేస్తున్నారు. మరో పదేళ్ల పాటు అన్ని భాషల్లోనూ బిజీ బిజీగా సినిమాలు చేసే విధంగా ఆఫర్లు దక్కించుకునేది అనే అభిప్రాయంను వ్యక్తం చేస్తున్నారు.

తెలుగులో కీర్తి సురేష్ చివరగా కల్కి 2898 ఏడీ సినిమాలో

తెలుగులో కీర్తి సురేష్ చివరగా కల్కి 2898 ఏడీ సినిమాలోవినిపించింది. అందులోని ఒక రోబోకి కీర్తి సురేష్ వాయిస్ ఓవర్ ఇచ్చింది. అంతకు ముందు తెలుగులో భోళా శంకర్ సినిమాలో నటించింది. ఆ సినిమాలో హీరోయిన్గా కాకుండా కీలక పాత్రలో నటించింది. టాలీవుడ్లో నానికి జోడీగా దసరా సినిమాలో హీరోయిన్గా నటించడం జరిగింది. తెలుగులో మరిన్ని సినిమాలను ఈమె చేయాలని అభిమానులు కోరుకుంటున్నారు. కానీ ప్రస్తుతం ఈమె దృష్టి మొత్తం హిందీ సినిమాలపై ఉన్నట్లు తెలుస్తోంది. పెళ్లి తర్వాత కూడా వరుసగా సినిమాలు, సిరీస్ల్లో నటిస్తూ బిజీగా ఉంది. రెండు తమిళ్ సినిమాలను సైతం ఈమె నటిస్తోంది. అతి త్వరలోనే ఈమె నటిస్తున్న అక్క వెబ్ సిరీస్ స్ట్రీమింగ్ కాబోతుంది.

## నభా నటేశ్.. పొట్టి నిక్కరులో కిర్రాక్ లుక్స్







టాలీవుడ్ లో తనదైన స్టైల్ తో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న నభా నటేశ్, తాజాగా తన గ్లామరస్ లుక్స్ తో మరోసారి సోషల్ మీడియాలో సంచలనం రేపింది. తెలుగులో తనకంటూ ఓ ప్రత్యేకమైన ఫ్యాన్ బేస్ను ఏర్పరచుకున్న నభా, గ్లామర్ పరంగా ఎప్పటికప్పుడు కొత్త ట్రెండ్స్ను సెట్ చేస్తూ ముందుకు సాగుతోంది. 'ఇస్మార్ట్ శంకర్' మూవీతో స్టార్ స్టేటస్ అందుకున్న ఈ అందాల భామ, ఇటీవల కొన్ని గ్లామరస్ ఫోటోలు షేర్ చేస్తూ ఫ్యాన్స్ను ఫిదా చేసేస్తోంది. తాజా ఫోటోషూట్ లో నభా నటేశ్ వైట్ క్రాప్ టాప్, లూస్ షార్ట్స్ లో స్టన్నింగ్ లుక్తో దర్శన మిచ్చిం ది. కిచెన్ వాతావరణంలో తన క్యూట్ ఎక్స్ప్రెషన్స్ తో ఫోటోషూట్ చేయించు కుంది. చేతిలో కోల్డ్ డ్రింక్, టేబుల్ మీద పిజ్జా ఉండటంతో ఫోటోలకు ప్రత్యేకమైన అర్థం వచ్చి పడింది. ఈ ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతుండగా, నభా స్టైల్ సెన్స్ గురించి ఫ్యాన్స్ పొగడ్తల వర్షం కురిపిస్తున్నారు. ఆమె ఈ క్యాజువల్ లుక్ లోనూ ఎంతో స్టన్నింగ్ గా కనిపించడం గమనార్హం. ఈ ఫోటోషూట్ లో ఆమె గ్లామర్ హైలైట్ అవ్వడమే కాకుండా, తన క్యూట్ ఎక్స్ప్రెషన్స్తో మరింత మేజిక్ క్రియేట్ చేసింది. కొందరు నెటిజన్లు "నభా ఈజ్ బ్యాక్" అంటూ కామెంట్స్ పెడుతుండగా, మరి కొందరు ఆమె మరిన్ని టాలీవుడ్ ప్రాజెక్ట్స్ చేయాలని కోరుతున్నారు. గతంలో నభా 'ఇస్మార్ట్ శంకర్' తో సంచలనం రేపినా, అనంతరం అనుకున్నంత పెద్ద హిట్లు అందుకోలేకపోయింది. అయితే తన గ్లామర్ గేమ్ లో ఎప్పటికప్పుడు కొత్త లెవల్స్ కు వెళ్లి ట్రెండ్ సెట్టర్ గా మారుతోంది. నభా నటేశ్ ప్రస్తుతం స్వయంభూ మూవీతో ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమవుతోంది. అలాగే ఒక స్టార్ సరసన నటిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ రెండు చిత్రాలు నభా కెరీర్ కి మళ్లీ మంచి ఊపును తీసుకురావొచ్చని అభిమానులు భావిస్తున్నారు. సోషల్ మీడియాలో తన లుక్స్ తో నిత్యం ట్రెండింగ్ లో ఉండే నభా, మరిన్ని ఆసక్తికరమైన ప్రాజెక్ట్స్ లో నటిస్తుందా? అనే ఆసక్తి అభిమానుల్లో నెలకొంది. మొత్తానికి, నభా నటేశ్ తాజా ఫోటోషూట్ గ్లామర్, స్టైల్ మరియు ఎక్స్ప్రెషన్స్ పరంగా మైండ్ బ్లోయింగ్ గా ఉందనే చెప్పాలి.

## తండేల్ డైరెక్టర్.. మరి నెక్స్ట్ ఏంటీ?

టాలీవుడ్ లో నేటితరం యువ దర్శకులలో మంచి గుర్తింపు అందుకున్న వారిలో చందూ ముండేటి టాప్ లిస్టులో ఉంటాడు అని చెప్పవచ్చు. మొదటి సినిమా కార్తికేయ తోనే అతనికి మంచి క్రేజ్ దక్కింది. ఇక ఎలాంటి సినిమా చేసినా కూడా అందులో ఏదో కొత్త కొత్త ఎలిమెంట్ ఉండేలా జాగ్రత్తలు తీసుకుంటూ వస్తున్నాడు. నాగచైతన్యతో ప్రేమమ్, ఇటీవల వచ్చిన తండేల్ రెండు కూడా బాక్సాఫీస్ వద్ద సాలీడ్ వసూళ్ళను అందుకున్నాయి. ఇక కార్తికేయ 2 పాన్ ఇండియ రేంజ్ లో హిట్ అయిన విషయం తెలిసిందే. ఆ సినిమా నుంచే అతనిపై బాలీవుడ్ మేకర్స్ ఫోకస్ కూడా పడింది. కానీ అతను ఎన్ని ఆఫర్స్ వచ్చినా కూడా కార్తికేయ 2 తరువాత తండేల్ సినిమానే చేశాడు. ఆ సినిమా నాగ చైతన్య కెరీర్లోనే బిగ్గెస్ట్ గ్రాస్ వసూళ్లు సాధించింది. నిజ జీవిత ఘటనల ఆధారంగా తెరకెక్కిన ఈ సినిమా బాక్సాఫీస్ను దుమ్ముదులిపేసింది. థియేటర్లలోనే కాదు, నెట్ఫ్లిక్స్లో కూడా ట్రెండ్ అవుతూ ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంది. ఇక సూర్య హీరోగా గీత ఆర్ట్స్ ప్రొడక్షన్ లో ఒక సినిమా కూడా లైన్ లో ఉంది. అలాగే ఇప్పుడు, బాలీవుడ్ వైపు నుంచి కూడా ఛాన్సులు వస్తున్నట్లు సమాచారం. ఇప్పటికే కొంతమంది టాప్ హీరోలు చర్చలు జరిపినట్లు తెలుస్తోంది. అలాగే కార్తిక్ ఆర్యన్తో ఒక సినిమా చేయడానికి సిద్ధమవుతున్నట్లు సమాచారం. కార్తికేయ 2 సమయంలోనే ఆయన కార్తిక్కు ఒక కథ చెప్పారని, ఇప్పుడు అది ముందుకు వెళ్లే అవకాశాలు ఉన్నాయని టాక్. ఇదే కాదు, హృతిక్ రోషన్తో కూడా చర్చలు జరుగుతున్నాయని అంటున్నారు. హృతిక్ సాధారణంగా కథను ఓకే చేయడానికి ఎక్కువ సమయం తీసుకుంటాడు, కానీ చందూ చెప్పిన కథపై ఆసక్తి చూపిస్తున్నట్లు తెలుస్తోంది. ఒకవేళ హృతిక్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లయితే, అది చందూ ముండేటికి బాలీవుడ్లో భారీ అవకాశాన్ని తెచ్చిపెట్టే చాన్స్ ఉంది. తెలుగులో కూడా చందూ ముండేటి కొత్త ప్రాజెక్టులపై చర్చలు జరుపుతున్నాడు. రామ్ పోతినేనితో ఒక సినిమా చేయాలని భావిస్తున్నట్లు సమాచారం. ప్రస్తుతం దర్శకుడు మహేష్ సినిమాతో బిజీగా ఉన్న రామ్ ఇటీవల సెట్స్ లోనే కలిసి చందూ స్టోరీని విన్నారట. గతంలో కూడా వీరిద్దరి మధ్య రెండు మూడు కథలు చర్చకు వచ్చాయి. ఇక ఈసారి రామ్ తొందరగా గ్రీన్ సిగ్నల్ ఇవ్వాలని చూస్తున్నట్లు తెలుస్తోంది. ఇటీవల వరుస విజయాలతో మంచి ఫామ్లో ఉన్న చందూ ముండేటి బాలీవుడ్, టాలీవుడ్ల్లో రెండు భారీ ప్రాజెక్టులపై పని చేస్తున్నట్లు తెలుస్తోంది. ఈ సంవత్సరం చివరినాటికి తన తదుపరి చిత్రాన్ని సెట్స్పైకి తీసుకెళ్లాలని నిర్ణయించుకున్నాడు. ఎవరు ముందుగా డేట్స్ ఇస్తారనే దానిపైనే ఆయన తదుపరి సినిమా ఆధారపడినట్లు తెలుస్తోంది. మరి ఛాన్స్ నెక్స్ట్ హీరోగా ఎవరు ఫైనల్ అవుతారో కాలమే సమాధానం ఇవ్వాలి.





## L2: ఎంపురాన్ ట్రైలర్: దైవ పుత్రుడే అన్యాయం చేస్తుంటే సైతాన్ ఆడే ఆట!




"దైవ పుత్రుడే అన్యాయం చేస్తున్నప్పుడు సైతాన్ ని కాకుండా ఎవరిని సాయం అడగగలం! " ఈ ఒక్క లైన్ తో థ్రిల్లర్ స్టోరి రక్తి కట్టిస్తోంది. ఈ లైన్లో ఎవరి ఊహకు అందని చాలా అర్థం దాగి ఉంది. మలయాళ సూపర్ స్టార్ మోహన్ లాల్ నటించిన లూసీఫర్ సీక్వెల్ వస్తోంది అంటే ఆమాత్రం బిల్డప్ ఉండాలి. లూసీఫర్ బ్లాక్ బస్టర్ విజయం సాధించాక నాలుగేళ్లుగా ఈ సినిమాకి సీక్వెల్ తెరకెక్కించేందుకు దర్శకుడు పృథ్వీరాజ్ సుకుమారన్ చాలా చెమటోడ్చారు. అతడు ఈ చిత్రంలో ఒక కీలక పాత్రను పోషించడమే గాక, దర్శకుడిగా 24 శాఖల్ని సమన్వయం చేస్తూ చాలా హార్డ్ వర్క్ చేసారని తాజాగా రిలీజైన ట్రైలర్ చెబుతోంది. ట్రైలర్ నాలుగు నిమిషాల నిడివితో ఆద్యంతం రక్తి కట్టించింది. హిందీ, తమిళం, తెలుగు, కన్నడ ట్రైలర్ను విడుదల చేయగా, మలయాళ ట్రైలర్ ఇంకా విడుదల కాలేదు. ఎంపురాన్ 2కి మోహన్ లాల్ -పృథ్వీరాజ్ సుకుమారన్ నటించిన సన్నివేశాలు యూనిక్ నెస్ తో రక్తి కట్టించాయి. ట్రైలర్ ఆద్యంతం అధికారం, దురాశ, ద్రోహం, ప్రతీకారంతో ఆధిపత్యం చెలాయించే ఎంపురాన్ ప్రపంచాన్ని మనకు పరిచయం చేస్తుంది. మోహన్లాల్ రక్షకుడైన స్టీఫెన్ నేడుంపల్లిగా ఎదిగే క్రమాన్ని ఈ ట్రైలర్ లో అద్భుతంగా ఆవిష్కరించారు. ఎంపురాన్ ట్రైలర్ పికె రాందాస్ వాయిస్ ఓవర్తో ఇంట్రెస్టింగ్ నోట్ తో ప్రారంభమైంది. తన పిల్లలు తన వారసులు కాదని, తనను అనుసరించే వారు తన పిల్లలనే పంచ్ లైన్ ఆకట్టుకుంటుంది. ఆ తర్వాత జతిన్ రాందాస్ గా టోవినో థామస్ను పరిచయం చేసారు. మంజు వారియర్ ప్రియా రాందాస్ తన కుమార్తె తన జీవితంలో ఏకైక ఆశ అంటూ ఎమోషన్ ని రగిలించిన సీన్ రక్తి కట్టిస్తోంది. ట్రైలర్ వీక్షించే కొద్దీ యాక్షన్ మోడ్లో రక్తి కట్టించింది. డ్రగ్ మాఫియా.. జిహాదీ గ్రూపులు %ఖ-ూా% (ఖురేష్ అబ్ రామ్) రంగ ప్రవేశంతో ప్రచార చిత్రం మరింత వేడెక్కింది. ట్రైలర్ ప్రారంభమైన దాదాపు ఒక నిమిషం తర్వాత మోహన్ లాల్ మాస్ ఎంట్రీ ఇవ్వడం, అప్పటివరకూ బిల్డప్ షాట్లు రక్తి కట్టించాయి. మోహన్ లాల్ అక స్టీఫెన్ నెడుంపల్లి గురించి తెలుసుకునే కొద్దీ గగుర్పాటుకు గురి చేసే చాలా విషయాలన్నాయి. లాల్ ఎంట్రీకి ముందు గ్రూపులు గ్రూపు రాజకీయాలు చర్చలు రక్తి కట్టిస్తాయి. పృథ్వీరాజ్ స్టైలిష్ అవతార్ లో జాయెద్ మసూద్గా కనిపించాడు. ట్రైలర్ ముగింపులో దేవుని స్వంత భూమికి తిరిగి రావాలని కోరుకుంటున్నందున.. మీరు ఎవరు? అనే ప్రశ్న. దానికి ఒకే ఒక్క సమాధానం.. మోహన్ లాల్ తన గంభీరమైన స్వరంతో 'లూసిఫర్' అని అంటాడు!. రాజకీయాలు మాఫియా అంశాలు ట్రైలర్ ఆద్యంతం రక్తి కట్టిస్తున్నాయి. ఇది భారీతనం నిండిన మరో లెవల్ సినిమా అని అర్థమవుతోంది. విజువల్ రిచ్ అంశాలన మరో లెవల్ సినిమా అని అర్థమవుతోంది. విజువల్సాతో రిచ్ అంపృథ్వీరాజ్ ఈ సినిమాని గ్రాండియర్ గా రూపొందించారని ట్రైలర్ చెబుతోంది. %ూ%2- ఎంపురాన్ .. పృథ్వీరాజ్ సుకుమారన్ దర్శకుడిగా అరంగేట్రం చేసిన లూసిఫర్కి సీక్వెల్. %ూ%2- ఎంపురాన్ మార్చి 27న థియేటర్లలో విడుదల కానుంది.